
మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 113 | కర్నూలు | ఆదివారం 18 మే 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- అక్టోబర్ 2 నాటికి చెత్త లేని పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
- స్వచ్ఛ ఆంధ్ర తోనే నిజమైన స్వర్ణ ఆంధ్ర సాధ్యం
- సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం
- హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తాం
- రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అంతం చేశాం...
- భవిష్యత్తులోనూ ఫ్యాక్షన్ తలెత్తనివ్వం
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- సీ.క్యాంపు రైతుబజార్ సందర్శన అనంతరం రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాటామంతీ
- పాణ్యం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ. 50 కోట్లు విడుదల
- రూ. 50 లక్షలతో ఉద్యానవన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన









పాణ్యం, . మే 17(శ్రీచక్ర) ; స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణకు కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగుదేశం హయాంలో రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని కూకటివేళ్లతో పెకలించివేశామని, భవిష్యత్తులోనూ సీమ గడ్డపై ఫ్యాక్షన్ మాట వినబడనివ్వమని స్పష్టం చేశారు. సీమకు పరిశ్రమలు తెచ్చి పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హరిత ఇంధన కేంద్రంగా సీమను తయారుచేస్తామని అన్నారు. ఆగస్టు 15 నుంచి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు సీ క్యాంప్ రైతుబజార్ ను పరిశీలించి అక్కడ రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. స్వచ్ఛాంధ్ర సాధనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలినేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. మన ఇల్లు, పరిసరాలు శుభ్రం చేసుకోవాలి. పల్లెలు, పట్టణాలు, చెరువులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, ఆస్పత్రులు, విద్యాలయాల్లో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహించాలి. దుమ్ము దులిపి స్వచ్ఛమైన ఆలోచనలు చేయాలి. ఆధునిక ప్రపంచంలో చాలామంది అనారోగ్యం పాలవుతున్నారు. ప్రతిరోజూ అందరూ యోగా చేయాలి. వచ్చే నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ విశాఖ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకూ యోగా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం. వ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధుడి కథను వినిపించిన సీఎం చంద్రబాబువ్యర్థాల రీ సైక్లింగ్ పై బుద్ధిడి కథ మనకు కనువిప్పు కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. బుద్ధుడు, శిష్యుడు మధ్య జరిగిన సంభాషణను ముఖ్యమంత్రి చదివి వినిపించారు. ఓరోజు బుద్ధుని దగ్గరకు వచ్చిన ఓ శిష్యుడు... మీరు ప్రపంచంలోని అందరి గురించి ఆలోచిస్తున్నారు. మీ సొంత శిష్యుల సంక్షేమం మీద కూడా కొంచెం దృష్టిపెడితే బాగుంటుంది కదా?" అన్నాడు. అందుకు ఏం కావాలో కోరుకోమని బుద్ధుడు చెప్పగా... తన బట్టలు పూర్తిగా చిరిగిపోయాయని, కొత్త బట్టలు కావాలని కోరాడు. బుద్ధుడు ఇచ్చిన కొత్త వస్త్రాలను తీసుకుని శిష్యుడు ఇంటికి వెళ్లిపోయాడు . కొద్ది రోజుల తర్వాత... బుద్ధుడుకి తన శిష్యుడికి ఇచ్చిన వస్త్రం గుర్తొచ్చి తానిచ్చిన కొత్త బట్టలు గురించి అడిగాడు. పాత వస్త్రం ఏం చేశావని బుద్ధుడు అడగ్గా అది నా పడక బొంతలో పరుపుగా వాడుతున్నానని శిష్యుడు చెప్పాడు. ఆ పాత పరుపును ఏం చేశావని అడగ్గా ...ఆ పాత బొంతను కిటికీ తెరగా వాడుతున్నా అన్నాడు. మరి పాత తెరను ఏం చేశావనగా....వంటగదిలో వేడి పాత్రలు దించేందుకు మసిగుడ్డగా ఉపయోగిస్తున్నా అని చెప్పాడు. వస్తువులను ఎలా వాడుకోవాలో తెలిసిన శిష్యుణ్ణి మనస్ఫూర్తిగా బుద్ధుడు అభినందించాడు. ఈ ప్రపంచంలో దేన్నీ వృథా చేయకుండా ప్రతి దాన్ని రీ సైకిల్ చేయడం ద్వారా ఉపయోగించుకోవచ్చని చెప్పేందుకే ఈ కథను చెప్పానని సీఎం చంద్రబాబు అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాంనెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయింది. అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పాను. ఇప్పటి వరకూ 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారు. రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్ . మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలి. చెత్త నుంచి ఎనర్జీ తీసే ప్రాజెక్టులు ప్రస్తుతం రెండు పనిచేస్తున్నాయి. భవిష్యత్ లో రాజమండ్రి, విజయవాడ, నెల్లూరు, కడపలో అందుబాటులోకి వస్తాయి. వీటి వల్ల 90 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉండే చెత్త ఎనర్జీగా తయారవుతుంది. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు బాగా పనిచేస్తున్నాయి. ఓర్వకల్లు డ్వాక్రా సంఘాలు కోవా బాగా తయారుచేస్తున్నారు. కోటిమందికి పైగా ఉన్న డ్వాక్రా మహిళలు గ్రామాల్లో ప్రజా చైతన్యం తేవాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నుంచి కంపోస్ట్ తయారీకి కేంద్రాలు ఏర్పాటు చేశాం. చెత్తను సేకరించి దాన్ని కంపోస్ట్ గా తయారుచేసి రైతులకు ఎరువుగా ఇవ్వాల్సిన బాధ్యత డ్వాక్రా సంఘాలకు అప్పగిస్తున్నాం. పొడి చెత్తను పరిశ్రమలకు పంపి రీ సైక్లింగ్ చేయిస్తాం.

## కర్నూలు ఎయిర్ పోర్ట్‌లో ముఖ్యమంత్రికి


# ఘన స్వాగతం





కర్నూలు మే, 17 (శ్రీచక్ర): కర్నూలు నగరంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కర్నూలు ఎయిర్పోర్ట్లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత పటేల్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, పత్తికొండ శాసనసభ్యులు కె ఈ శ్యాంబాబు, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, నందికొట్కూరు శాసనసభ్యులు జయ సూర్య, ఎమ్మెల్సీ బిటి నాయుడు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్సీ బి. తిరుమల నాయుడు, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్, స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, స్టేట్ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, స్టేట్ బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, స్టేట్ రజక ఫెడరేషన్ చైర్మన్ సావిత్రి, కేడీసీసీబీ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్,, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ప్తిక్కా రెడ్డి, మాజీ గౌరు వెంకటరెడ్డి, మాంద్ర శివానందరెడ్డి, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ రామకృష్ణ, జనసేన జిల్లా ప్రెసిడెంట్ చింతా సురేష్ బాబు, కెవి సుబ్బారెడ్డి, వైకుంఠం జ్యోతి, ఏవి సుబ్బారెడ్డి, ఎల్వీ ప్రసాద్, కేసీ హరి.. తదితరులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు

## ఏడు ప్రతినిధి బృందాలు.. టీమ్ లీడర్లు వీరే..



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) ఉగ్రవాదుల బండారాన్ని బయటపెట్టేందుకు, ఉగ్రకుట్రల్ని అందరికీ విశదీకరించేందుకు భారత ప్రతినిధులను విదేశాలకు మోదీ సర్కార్ పంపుతోంది. ఇందుకోసం 7 అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ టీమ్‌లను లీడ్ చేసే నాయకుల పేర్లను కూడా ప్రకటించింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల లిస్ట్ పంపాలంటూ అన్ని పార్టీలను కేంద్రం కోరింది. అనంతరం ప్రతినిధుల బృందం జాబితాను ప్రకటించింది. మే ద్వితీయార్థంలో ఈ టీమ్‌లు విదేశాలకు వెళ్లనున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన క్రమంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది.కాగా, కేంద్రం ప్రకటించిన ఏడు ప్రతినిధుల బృందాలకు ఏడుగురు పార్లమెంట్ సభ్యులు సారథ్యం వహించనున్నారు. కాంగ్రెస్ నుంచి శశిథరూర్, బీజేపీ నుంచి రవిశంకర్ ప్రసాద్, జేడీయూ నుంచి సంజయ్ కుమార్ ఝా, బీజేపీ నుంచి బైజయంత్ పాండా, డీఎంకే నుంచి కనిమొళి, ఎన్‌సీపీ నుంచి సుప్రియా సూలే, శివసేన నుంచి శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే పేర్లను ప్రకటించారు. ¯ వరుణ్ జెఫ్ కూడా ఉన్నారు. ఏడు ప్రతినిధి బృందాలలో నాలుగింటికి అధికార ఎన్డీయే, మూడింటికి విపక్ష ఇండియా కూటమి సారథ్యం వహించనున్నాయి. ఒక్కో డెలిగేషన్ సుమారు దౌత్యవేత్తలు ఉంటారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## సి.క్యాంపు రైతు బజార్ విస్తరణకు రూ.6 కోట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు రాష్ట్ర మంత్రి టీజీ భరత్



కర్నూలు, మే 17 (శ్రీచక్ర): కర్నూలు నగరంలోని సి.క్యాంపు రైతు బజార్ ను విస్తరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.6 కోట్లు ప్రకటించారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శనివారం రైతు బజార్ లో స్వర్ణ ఆంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు బజార్ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి భరత్ తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం వెంటనే మాట్లాడుతూ రూ.6 కోట్లతో రైతుబజార్ విస్తరణ చేపడతామని ప్రకటించారని మంత్రి టీజీ భరత్ చెప్పారు. పార్కింగ్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, సంవత్సరం లోపు రైతు బజార్ విస్తరణ పనులు పూర్తి చేయాలని అధికారులను సీఎం ఆదేశించారన్నారు. ఇక్కడే అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారన్నారు. రైతు బజార్ విస్తరణకు నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబుకు.. మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఓర్వకల్లు విమానాశ్రయం చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు .. మంత్రి టీజీ భరత్ ఘనంగా స్వాగతం పలికారు

## ఇద్దరు రైతులకు కిసాన్ డ్రోన్ లను అందచేసిన ముఖ్యమంత్రి బాబు




కర్నూలు, మే 17 (శ్రీచక్ర):?ఇద్దరు రైతులకు కిసాన్ డ్రోన్ లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందచేశారు. శనివారం కర్నూలు నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ప్రజా వేదిక కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ – కిసాన్ డ్రోన్స్ స్టాల్, లను, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, స్టాల్, ఎకో సైన్, హిందుస్థాన్ రీసైక్లింగ్ హబ్, నానో బబుల్ మిషన్ పరిశీలించారు. ముఖ్యమంత్రి వ్యవసాయ యాంత్రీకరణ – కిషన్ డ్రోన్స్ స్టాల్ ను పరిశీలిస్తూ వ్యవసాయంలో డ్రోన్ కిసాన్ డ్రోన్ ను ఉపయోగిస్తున్న కోడుమూరు మండలం కొంగనపాడుకు చెందిన రాఘవేంద్ర గౌడ్ తో మాట్లాడారు. ఎన్ని ఎకరాలలో డ్రోన్ స్ప్రేయింగ్ చేశారు , రైతులకు ఎకరా మీద ఎంత లాభం వస్తుంది, సీజన్ పరంగా ఎంత లాభం వస్తుంది, అని వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ అంశం మీద ఒక ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. ఇంకా ఎక్కువ మంది రైతులకు డ్రోన్ లను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర స్టాల్ ను పరిశీలిస్తూ నెలవారీగా కార్యక్రమాల నిర్వహణ బోర్డు ను పరిశీలించారు.. రీసైక్లింగ్ కంపెనీ స్టాల్ ను పరిశీలిస్తూ రాష్ట్రంలో ఉన్న 16 వేల గ్రామాలకు సంబంధించిన ప్లాస్టిక్, ఈ వేస్ట్, బ్యాటరీ తదితర డ్రై వేస్ట్ ను కలెక్ట్ చేసి టెండర్ లకు పిలుస్తామని అందులో పార్టిసిపేట్ అవ్వాలని ముఖ్యమంత్రి రీసైక్లింగ్ కంపెనీకి సూచించారు. నానో బబుల్ టెక్నాలజీ స్టాల్ ను పరిశీలిస్తున్న సమయంలో అక్కడ ఉన్న ప్రతినిధి ఈ మెషిన్ గురించి ముఖ్యమంత్రి కి వివరిస్తూ ఈ మెషిన్ ను సరస్సులు, చెరువులలోకి పంపించిన ఎడల శుభ్రం చేస్తుందని, తెలుపగా 3 ప్రదేశాలలో ఉన్నటువంటి చెరువులలో ఈ మెషిన్ ను పంపించి ఎలా ఉపయోగకరంగా ఉందో తెలియచేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారిని ఆదేశించారు. క్రిష్ణగిరి మండలం పోతుకల్లు గ్రామానికి చెందిన పుచ్చలపల్లి సుందర రామయ్య రైతు గ్రూపు సభ్యుడు మార్కండేయులుకు, దేవనకొండ మండలం కరివేముల గ్రామానికి చెందిన బిస్మిల్లా గ్రూపు రైతు షేక్ బడే షా వలీ కి ముఖ్యమంత్రి కిసాన్ డ్రోన్ లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, రాష్ట్ర న్యాయశాఖ ు మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రివర్యులు యన్.యండి. ఫరూక్,రాష్ట్ర రోడ్లు ు భవనాలు, మౌలిక వసతులు ు పెట్టుబడుల శాఖా మంత్రివర్యులు బి.సి.జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితరులు పాల్గొన్నారు..

# సంపాదకీయం

## బ్రహ్మోస్ తో చైనాలో వణుకు

భారత సైన్యం ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. తర్వాత పాకిస్థాన్ ప్రయోగించిన తుర్కియే డ్రోన్లు, చైనా లాంఛర్లను కూడా మన ఎస్-400 తునాతునకలు చేసింది. దీంతో పాకిస్థాన్ అమెరికాను శరణు కోరింది. ఇదే సమయంలో భారత సైనిక శక్తిని చూసిన డ్రాగన్ దేశం చైనా ఉలిక్కిపడింది. దీంతో మన సైనిక రహస్యాలు తెలుసుకునేందుకు దొడ్డిగారిన ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో భారత జలాల సమీపంలో చైనాకు చెందిన గూఢచారి నౌక 'డా యాంగ్ యీ హావ్' కదలికలు అనేక అనుమానాలకు తావిచ్చాయి. ఈ నౌక హైడ్రోగ్రాఫిక్ సర్వేల పేరుతో భారత నౌకాదళ కదలికలను, జలాంతర్గాముల రాకపోకలను నిశితంగా గమనిస్తోందని, చైనా-పాకిస్థాన్ రాజకీయ సహకారాన్ని సూచిస్తోందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ నౌక కదలికలు భారత్‌కు సవాల్‌గా మారడమే కాకుండా, హిందూ మహాసముద్రంలో చైనా యొక్క వ్యూహాత్మక ఆసక్తులను కూడా బయటపెడుతున్నాయి.డా యాంగ్ యీ హావ్ ఒక భౌగోళిక, భౌతిక సర్వే నౌకగా చైనా పేర్కొన్నప్పటికీ, దీనిని భారత్‌తో సహా అనేక దేశాలు గూఢచార నౌకగా పరిగణిస్తున్నాయి. ఈ నౌక అధునాతన సెన్సర్లు, హైడ్రోగ్రాఫిక్ పరికరాలతో సముద్ర గర్భంలోని భౌగోళిక నిర్మాణాలను మ్యాప్ చేయగలదు, జలాంతర్గాముల కదలికలను గుర్తించగలదు. మిసైల్ పరీక్షల సమాచారాన్ని సేకరించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ నౌక భారత జలాల సమీపంలో మలక్కా జలసంధి నుండి శ్రీలంక దక్షిణం వైపు కదలడం గమనార్హం. ఈ కదలికలు భారత నౌకాదళం యొక్క ప్రతిస్పందన సామర్థ్యాన్ని, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి యుద్ధ నౌకల కదలికలను పసిగట్టే ప్రయత్నంగా భావిస్తున్నారు.చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో భాగమైన చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా నిర్మాణంలో ఉంది. ఈ ప్రాజెక్టుపై భారత్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఇది భారత సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తుందని భావిస్తోంది. సీపీఈసీ విజయవంతంగా అమలు కావాలంటే, పాకిస్థాన్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక బలం అవసరం, ఇది చైనాకు కీలకం. డా యాంగ్ యీ హావ్ కదలికలు ఈ ప్రాజెక్టు భద్రత కోసం సమాచార సేకరణలో భాగంగా ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌లోని జివానీ, గ్వాదర్ లేదా జిబౌటీ వంటి ప్రాంతాల్లో చైనా నిర్మించాలనుకుంటున్న సైనిక లాజిస్టిక్స్ బేస్‌కు ఉపయోగపడవచ్చు.ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో అత్యంత అప్రమత్తంగా ఉంది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో సమాయత్తమైన యుద్ధ నౌకలు, జలాంతర్గాములు మోహరించబడ్డాయి. ఈ సందర్భంలో చైనా గూఢచారి నౌక కదలికలు భారత నౌకాదళ కమ్యూనికేషన్‌లను అడ్డుకోవడానికి, జలాంతర్గాముల రాకపోకలను ట్రాక్ చేయడానికి ఉపయోగపడవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత నౌకాదళం ఈ కదలికలను నిశితంగా గమనిస్తూ, ఏదైనా దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉంది.చైనా హిందూ మహాసముద్రంలో తన సైనిక, ఆర్థిక ప్రాబల్యాన్ని పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. డా యాంగ్ యీ హావ్ వంటి నౌకలు సముద్ర గర్భంలోని ఖనిజ వనరులను, సముద్ర జలాల స్వభావాన్ని అధ్యయనం చేస్తూ, చైనా నౌకాదళం జలాంతర్గామి యుద్ధ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సమాచారం సేకరిస్తున్నాయి. ఇవి భారత్‌తోపాటు ఇతర దేశాల సైనిక కదలికలను గమనించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆపరేషన్ సింధూర్‌పై భారత్‌కు వ్యతిరేకంగా , పాకిస్తాన్‌కు అనుకూలంగా తప్పుడు ప్రచారం చేశాయి టర్కీ , చైనా మీడియా సంస్థలు. అందుకే భారత్ కఠిన చర్యలు తీసుకుంది. పేర్లను మార్చేందుకు గతంలోనూ చైనా ప్రయత్నాలు చేసింది. 2017 నుంచి ఇప్పటికి నాలుగు సార్లు ఇలా కొన్ని ప్రాంతాల పేర్లు మార్చుతూ వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే అంటూ మరోసారి స్పష్టం చేసిన కేంద్రం.. ఇలా భారత భూభాగాల పేర్లు, మ్యాప్‌లు మార్చే హక్కు చైనాకు లేదని కౌంటర్ ఇచ్చింది.

# తణుకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం






తణుకు: మే 17, శ్రీ చక్రతణుకు జిల్లా ఆస్పత్రిని అందరి సహకారంతో అన్ని విధాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారుశనివారం తణుకు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశంలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. తొలుత ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.అరుణ గత సమావేశంలో నమోదు చేసినఅంశాలపై తీసుకున్న చర్యలను కమిటీకి వివరించారు. అనంతరంకమిటీ ఆమోదంకొరకుఉంచిన26 అంశాలపై క్షుణ్ణంగాచర్చించడం జరిగింది. కొన్ని పనులకు ఆమోదం తెలుపగా, మరికొన్ని అంశాలు సంబంధించి సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. ప్రతి పనిని కమిటీ సభ్యులతో చర్చించి ఆమోదం పొందిన తర్వాతే చేపట్టాలని సూచించారు. హాస్పటల్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ సకాలం లో రెన్యువల్ చేయకపోవడంపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆసుపత్రికి ప్రధాన వనరుగా ఉండాల్సిన బ్లడ్ బ్యాంకు రెన్యువల్ విషయంలో అలసత్వం వహించడం తీవ్ర చర్యగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రోగులకు అందించే భోజనాన్ని సప్లై చేసేందుకు డైట్ కాంటాక్ట్ మార్చి నెలాఖరు నాటితో ముగియడంతో సర్వీసును కొనసాగించడానికి ఇప్పటివరకు ఎందుకు ప్రతిపాదనలను సమర్పించలేదని నిలదీశారు. వెంటనే ప్రతిపాదనలను సిద్ధం చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా ఆమోదం పొందాలని ఆదేశించారు. కంటి సర్జరీలు, ఆర్థోపెడిక్ సేవలు అందడం లేదని పలు ఫిర్యాదులు వస్తున్నాయని శాసనసభ్యులు సమావేశం దృష్టికి తీసుకురాగా దీనిపై క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. హాస్పిటల్లో ప్రధానంగాకంటి వైద్యులు, ఆర్థోపెడిక్, ఫిజిషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనిదీనికారణంగాసర్వీసులోఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఆసుపత్రిలో ప్రధాన విభాగాల్లో వైద్యుల కొరతపై వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి లేఖరాసి భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల కంటి పరీక్షలు క్యాంపును నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి, కళ్ళజోళ్ళు అందజేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బిల్డింగ్ నిర్మాణం చేసి పైన ప్లాస్టింగ్ చేయకుండా వదిలేసినందుకు ఏపీ ఎం ఐ డి సి ఇంజనీర్లపై కలెక్టర్ ఆగ్రహంవ్యక్తం చేశారు. ఆకువీడు ఆసుపత్రి భవనం నందు కూడా ఇలానే చేశారని, తణుకు, ఆకువీడు ఆసుపత్రుల బిల్డింగులు పై భాగంలో ప్లాస్టింగ్ పనులను పూర్తిచేసి పదిహేను రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో డయాలసిస్ పేషంట్లకు బెడ్లను 10 నుండి 15 వరకు పెంచడం జరిగిందని, డాక్టర్ల నియామకాలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కంటి విభాగాన్ని, తల్లి పిల్లల విభాగాన్ని, ఫిమేల్ వార్డులను పరిశీలించి ఆసుపత్రి సూపరింటెండెంట్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో తణుకు శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్‌భానో, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పగడాల సూర్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి అరుణ, డిఎంహెచ్వో డాక్టర్ జి.గీతాబాయి,ఆర్ఎంఓడాక్టర్ఎల్‌సాయి బాలాజీ, మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, కమిటీ సభ్యులు కామరాజ్, డాక్టర్ అయేషాఖాన్, కే. కిరణ్మై, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి ఓటిఎస్ విధానాన్ని అమలు పరచాలి







జీలుగుమిల్లి మే 17 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లోని కోపరేటివ్ సొసైటీ లో రుణాలు తీసుకున్నటువంటి రైతులకు బకాయిల నోటీసులు ఇచ్చి వెంటనే చెల్లించాలని రైతులను ఇబ్బంది చేస్తున్నారని రైతుల పట్ల కక్ష సాధింపు చర్యలు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ రైతులకు వన్ టైమ్ షటిల్ మెంట్ వెసులుబాటు కల్పించాలి లేదా రుణ మాఫీ చేయాలి అని అన్నారు. మరియు అత్యధిక వడ్డీలుతో చెల్లించలేకపోతున్నారని తీసుకున్న రుణం చెల్లించని పక్షంలో ఆస్తులను జప్తు చేస్తామని రైతులను ఒత్తిడి చేస్తున్నారు అని అన్నారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ కు స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కు త్వరలో వినతి పత్రం అందజేయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి .దర్భ గూడెం. ములగలంపల్లి. బుట్టాయిగూడెం. . పే రాబత్తుల లక్ష్మీనారాయణ. కొప్పుల శ్రీను. కొల్లూరి పద్మనాభం .రావి సుబ్బారావు .కొప్పుల సుబ్బారావు. తూంపాటి దుర్గారావు. గద్దె దుర్గారావు పాల్గొన్నారు

# సి. క్యాంపు రైతు బజార్ ను ఉత్తమ రైతు బజార్ గా అభివృద్ధి చేస్తాం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

కర్నూలు, మే 17 (శ్రీచక్ర): సి. క్యాంపు రైతు బజార్ ను ఉత్తమ రైతు బజార్ గా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సి క్యాంప్ రైతుబజార్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కార్మికులు అయ్యమ్మ, వెంకటేష్ లతో మాట్లాడారు. వారి కుటుంబ వివరాలు, యోగక్షేమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.. అక్కడే ఉన్న కూరగాయలు, పండ్లు,పూలు అమ్ముకునే రైతులతో మాట్లాడుతూ ఎన్ని ఎకరాల పొలం ఉంది, రోజుకు ఎంత వ్యాపారం జరుగుతుంది, సంవత్సరానికి ఆదాయం ఎంత వస్తుంది, అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీరా దోస కొనుగోలు చేసి, డబ్బు చెల్లించారు..ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని ముఖ్యమంత్రి పరిశీలించి ప్రతి రైతు బజార్లో ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.బయో డైజెస్టర్ యంత్రం ద్వారా కూరగాయల వ్యర్థాలను ప్రాసెస్ చేసి ఎరువులు ఏ విధంగా తయారు చేస్తారు అని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.. అలాగే టాయిలెట్ లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, రైతు బజార్ సీఈఓ మాధవి లత, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు ,డిడి శ్రీకాంత్ రెడ్డి, ఏడి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జాలవడి సచివాలయ బోర్డుపై పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయినా కూడా పేర్లను మార్చరా...?






పెద్దకడబూరు,మే, 17 (శ్రీ చక్ర):- పెద్ద కడుబూరు మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో సచివాలయం దగ్గర బయట ఉన్న బోర్డుపై కానీ సమాచార హక్కు బోర్డుపై కానీ పంచాయతీ కార్యదర్శి ఈటి.లక్ష్మి గత ఏడాది కిందటే బదిలీపై వెళ్లిన కూడా సచివాలయం దగ్గర ఏ బోర్డులో చూసిన బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి పేరే దర్శనం ఇవ్వడంతో సచివాలయానికి వచ్చే సిబ్బంది, జాలవడి గ్రామ ప్రజలు అవాక్కైపోతున్నారు. అధికారులు మారిన, బోర్డులపై పేర్లు ఎలా మారవా అంటూ అన్నదాతలు,మహిళలు, రాజకీయ విశ్లేషకులు బోర్డులపై పేర్లను చూసి తీవ్ర ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.

# స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

మంత్రాలయం ,మే 17, (శ్రీచక్ర) : మన ఇంటితో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎంపిడిఓ నూర్జహాన్ ప్రజలకు సూచించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని తెలిపారు. నీరు నిలిచి అపరిశుభ్రంగా ఉంటే దోమలు ఈగలు వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడి ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్యంతో పాటు




ఆర్థికంగా నష్టపోతారని చెప్పారు. అందువల్ల పరిశుభ్రతో ఉంటే ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు. అనంతరం ఎండ తీవ్రతను తట్టుకోవడానికి సూచన చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మంచినీటిని మజ్జిగను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ రవి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఆర్ డబ్లూఎస్ ఎఇ వెంకటరాముడు, ఇంచార్జ్ కార్యదర్శి ఇస్రత్ భాష, విఆర్ఓ భీమనగౌడు, సచివాలయ, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# టీజీ వెంకటేష్ మహోన్నత వ్యక్తిగా గుర్తింపు..

### టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకల్లో.. రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన ఇన్ చార్జ్ బి లక్ష్మన్న



మంత్రాలయం, మే17, (శ్రీచక్ర) : అంచలంచలుగా ఎదిగి కర్నూలు జిల్లాలో ఒక మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందిన ప్రముఖ వ్యక్తి మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ అని మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న అన్నారు. కర్నూలులో టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో పాల్గొని టీజీ వెంకటేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న మాట్లాడుతూ, టీజీ వెంకటేష్ లాంటి మహానుభావులు నూటికో, కోటికో ఒకరు పుడతారని ఆయన ప్రజలకు చేసిన సహాయాన్ని, ప్రజలకు ఎన్నో చేసిన సేవలను చేశారని కొనియాడారు. ఆదోనిలో జన్మించిన టీజీ వెంకటేష్ బాల్యంలోనే ఎన్నో సాహస కార్యాలు చేశాడన్నారు. ఎంతో ఉన్నత స్థాయికి చేరుకుని కర్నూలు జిల్లాలో పరిశ్రమల స్థాపించాడం జరిగిందన్నారు. ఆయన రాష్ట్రంలోనే కాదు దేశంలో చాలా చోట్ల పరిశ్రమలను స్థాపించి ప్రత్యక్షంగా కొన్ని వేల మందికి పరోక్షంగా లక్షల మందికి జీవనోపాధి కల్పిస్తున్నారన్నారు. టీజీ వెంకటేష్ ను ఎన్ డి ఏ కూటమి తరపున కర్నూలు లోకసభ స్థానానికి పోటీ చేసి గెలిచి కేంద్ర మంత్రిగా చూడాలని ప్రజల కోరిక అని తెలిపారు. అనంతరం శాలువతో సన్మానించి పూల బొకెను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ కు స్వాగతం..టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి



మంత్రాలయం, మే17, (శ్రీచక్ర) : కర్నూలు జిల్లాకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణకు శనివారం మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రాలయం నియోజకవర్గం పలు అభివృద్ధి పనులకు సంబంధించి న కార్యక్రమాలను ఇంచార్జ్ లెటర్ పాడ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే సీఎం పాల్గొన్న పలు అభివృద్ధి కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి పాల్గొన్నారు.



## పుల్లగుమ్మి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర - స్వఛ ఆంధ్ర



వెల్దుర్తి మే 17 (శ్రీ చక్ర) : మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో పుల్లగుమ్మి గ్రామంలో స్వర్ణ ఆంధ్ర - స్వఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల అభివృద్ధి అధికారిని సుహాసినమ్మ హెల్త్ క్యాంపు విజిట్ చేయడం జరిగింది. అదేవిధంగా చలివేంద్రం ఏర్పాటును తనిఖీ చేయడం జరిగింది. పశువుల తొట్టిలను తనిఖీ చేశారు. అలాగే మొక్కలు కూడా నాటడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో మేడం తో పాటు గ్రామ నాయకులు శ్రీ వెంకటేశ్వర రెడ్డి పంచాయతీ కార్యదర్శి రహమత్ బాషా మరియు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు అందరూ హాజరు కావడం జరిగింది.

## ఆపదలో ఆదుకునే పార్టీ జనసేన..

### జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా.. . ప్రమాదం జరిగితే ఐదు లక్షల బీమా.. జనసేన పార్టీ ఇన్ చార్జ్ బి లక్ష్మన్న





మంత్రాలయం, మే 17,(శ్రీచక్ర) : మంత్రాలయం నియోజవర్గం క్రియాశీలక మెంబర్లకు ఆపదలో ఆదుకునే పార్టీ జనసేన పార్టీ అని మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ వాల్మీకి లక్ష్మన్న తెలిపారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, క్రియాశీలక మెంబర్లకు ఐడి కార్డులు కిట్ల పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న, మంగళగిరి ఆఫీసు నుంచి ప్రత్యేక ఆఫీసర్లు సాయి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ క్రియాశీలక మెంబర్లకు కుటుంబ భరోసా కోసం బీమా పథకాన్ని వర్తింపజేశారు. క్రియాశీలక మెంబర్లకు ఏదైనా ప్రమాదం జరిగితే. రూ. 50వేల రూపాయల వరకు మెడికల్ ఖర్చులు. ఒకవేళ ప్రమాదంలో చనిపోతే వారి కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షలు చెక్కు కుటుంబ సభ్యులకు అందజేస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈసారి అత్యధిక సంఖ్యలో క్రియాశీలక మెంబర్లుగా చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోజురోజుకీ జనసేన పార్టీ బలోపేతం అవుతున్నది. రాబోవు కాలంలో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా జనసేన పార్టీ తన సత్తా చూపిస్తుందని లక్ష్మణ ధీమా వ్యక్తం చేశారు . జనసేన పార్టీ హెడ్ ఆఫీస్ మంగళగిరి ఆఫీస్ నుంచి ప్రత్యేక ఆఫీసర్గా వచ్చిన సాయి జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను, జనసేన పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో సి వీరా రెడ్డి, బజారి, ఎస్ చిన్న, సుమిత్ర, బీవీ రవిచంద్ర,ఆలీ భాష,ఏసన్న,ప్రభుదాన్, నరసింహులు, చెన్నారెడ్డి,అబ్దుల్,రాంప్రసాద్,తిక్కయ్య,రామాంజనేయులు,గణేష్, మరియు నాలుగు మండలాల జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసైనికుల భద్రత, వారి కుటుంబ సభ్యులకు భరోసాయే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉద్దేశం... !,

### జెఎస్పి తాలుకా నాయకులు బి సి నాగరాజు

ఎమ్మిగనూరు మే, 17 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని మండల ఆఫీసు ఆవరణలో తాలుకా జనసేన పార్టీ నాయకులు బిసి.నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కిట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు, తదనంతరం ఆయన పత్రికా ముఖంగా మాట్లాడుతూ మా జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె. పవన్ కళ్యాణ్ సమాలోచనలో భాగంగా ప్రమాదకర ఆపదలో ఉన్న జనసైనికులను ఆదుకునే పార్టీయే జనసేన పార్టీ అని జనసైనికులకు అండ, దండగా ఉంటూ, వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్ భరోసాగా నిలుస్తూ విపత్కర ప్రమాదం జరిగితే ఐదు లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ జనసేన పార్టీ అని తెలియజేశారు, ఒకవేళ మెంబర్లకు ఏదైనా ప్రమాదం జరిగితే 50వేల రూపాయల వరకు మెడికల్ ఖర్చులు ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఈసారి అత్యధిక సంఖ్యలో క్రియాశీలక సభ్యత్వ మెంబర్లుగా చేయడం జరిగిందని, రాష్ట్రంలో రోజురోజుకీ జనసేన పార్టీ బలోపేతం అవుతున్నదని, రాబోవు కాలంలో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా జనసేన పార్టీ తన సత్తా చూపిస్తుందని బిసి.నాగరాజు ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జెఎస్పి తాలుకా క్రియాశీలక నాయకులు పవన్ కుమార్, కార్యకర్తలు రాజశేఖర్, నర్సింహులు వివిధ మండలాల జనసేన పా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంట్రాక్టర్, ప్రైవేటు ఇంజనీర్ నిర్మాణ లోపం వల్ల గోడకూలి గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలి,


### సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్,

ఎమ్మిగనూర్, మే,17 (శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని కోసిగి రోడ్డు నందు ఎల్లమ్మ బీడు దగ్గర మూడు అంతస్తుల భవన నిర్మాణ దశలో కాంట్రాక్టర్ మరియు ప్రైవేటు ఇంజనీర్ జరిపిన నిర్మాణ రాహిత్య లోపాల వలన గాయాల పాలైన క్షతగాత్రులకు ఆర్థిక సహాయం అందించాలని సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కి ఘటన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ నిన్నటి రోజున శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో నిర్మాణం నందు గల మూడంతస్తుల భవనం నుండి ఒక గోడ కూలి పక్కనే ఉన్న పూరి గుడిసె రేకుల ఇళ్ల పై నేలకొరిగిందని అన్నారు. గుడిసిలో ఉన్న 14 మంది పేద ప్రజలు ఉమ్మడి కుటుంబంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు . మూడంతస్తుల భవనంలోని గోడ నేలకొరగడం వలన కురువ శ్రీరాములు కుటుంబం నందు గల ఇద్దరు పిల్లలు పై తీవ్ర గాయాలై వారి పరిస్థితి విషమంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన ఇద్దరు చిన్నారులు లిఖిత,రుచిత కర్నూలు కేర్ హాస్పిటల్ నందు వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉన్నారని తెలిపారు. కురువ శ్రీరాములు కూడా తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులకు స్వల్ప గాయాలు వలన ప్రమాదం నుండి బయటపడ్డారని అన్నారు.



నిర్మాణ బాధ్యత రహితంగా వ్యవహరించిన ప్రైవేటు ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ పై ఏమ్మిగనూరు మున్సిపాలిటీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఇంజనీర్ వారి లైసెన్సును రద్దు చేయాలని కోరారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన వారి నుండి క్షతగాత్రులకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని, నేలకొరిగిన పూరిగుడిసెకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పూర్తిగా కోలుకునేంతవరకు ప్రవేట్ ఇంజనీర్ మరియు కాంట్రాక్టర్ వారే ఆసుపత్రి ఖర్చులు భరించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మున్సిపాలిటీ అధికారులు భవన నిర్మాణం చేపడుతున్నటువంటి వారికి పూర్తిగా అవగాహన కల్పించి, నిర్మాణ రహితంగా ఉన్నటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ. ఎఫ్.టి.యు నాయకులు ఎన్.బాలరాజు,బాబు,పి.వై.ఎల్ నాయకులు ఎస్.మునెప్ప,యూసఫ్,ఏఐకెఎంఎస్ నాయకులు పెద్దారెడ్డి,ఎల్లప్ప,మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాయమవుతున్న సచివాలయం ఉద్యోగులు..






వెల్దుర్తి/ మే 17 (శ్రీ చక్ర) : మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామం నందు సచివాలయం ఉద్యోగులు విధులకు హాజరుకాకుండా మాయమవుతున్నారు. వారి అవసరాల నిమిత్తం లీవ్ లెటర్ లేకుండానే వారి ఇష్టం వచ్చినట్లుగా సెలవు ప్రకటించుకుంటున్నారు. సంబంధిత అధికారులు మాత్రం సచివాలయం ఉద్యోగులపై నిఘా ఉంచడంలో పూర్తిగా విఫలం చెందారు. వీరు విధుల పట్ల అలసత్వం వహించడంతో గ్రామంలో సేవలు నిలిచిపోయినట్లు సమాచారం. సచివాలయంలో ఇద్దరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరంగాపురం గ్రామంలో శనివారం కావడంతో ఆదివారం కూడా కలిసి వస్తుందని సంబంధిత అధికారులు సెలవు ఇవ్వకపోయినా సంబంధిత పై అధికారులకు సమాచారం ఇవ్వకుండానే సెలవు ప్రకటించుకొని వెళ్తున్నారు. ఇలాంటి ఉద్యోగులపై చర్యలు తీసుకొని ప్రజలకు సేవలు చేసే విధంగా చూడాలని శ్రీరంగాపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఈ దేశ రక్షణ ఈ సాంస్కృతితోనే ముడిపడి ఉన్నది డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

ఆలూరు, మే 17 (శ్రీచక్ర): మన పురాణ ఇతిహాసాలు ధర్మానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చాయో దేశ భక్తి, దేశ రక్షణ, ఈదేశం పట్ల మనం నడుచుకోవలసిన విధివిధానాలను ఘంటాపదంగా నొక్కి చెప్పాయని, అందుకే ప్రతి వ్యక్తి పురాణ ఇతిహాసాలను గురించి తెలుసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. అంతకు ముందు ప్రతిరోజు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇ.ఆర్.కె.వి. ప్రసాద్ రావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

# ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పార్క్ ను సుందరీకరించండి

### స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఉద్యానవనం పార్క్ భూమి పూజ చేసి పైలాన్ ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు








కర్నూలు, మే 17 (శ్రీచక్ర): ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పార్క్ ను సుందరీకరించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు నగరంలోని ధనలక్ష్మి నగర్ జై రాజ్ ఇస్పాత్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులలో భాగంగా 67 సెంట్ల విస్తీర్ణంలో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ఉద్యానవనం పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, అధికారులతో కలిసి పైలాన్ ను ఆవిష్కరించారు. పార్క్ విస్తీర్ణం, సుందరీకరణ గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాయంకాలం ప్రజలు వచ్చి ప్రశాంతంగా కూర్చునే విధంగా ఈ పార్కును అభివృద్ధి చేయాలని, అందుకనుగుణంగా రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ సూచనలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు. రెండు నెలల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కులో సోలార్ లైటింగ్, ఫిట్నెస్ జోన్, మల్టీపర్పస్ లాన్, సీనియర్ సిటిజెన్ ఏరియా, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, సిట్టింగ్ బెంచెస్, వాకింగ్ ట్రాక్, స్టోన్ గ్రావెల్ బెడ్ ఏర్పాటు చేసి బెస్ట్ పార్కుగా తీర్చిదిద్దాలన్నారు. పార్క్ నిర్వహణ కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమం ఈ పార్కు లో చాలా బాగా చేయించాలని అధికారులను ఆదేశించారు.. రాత్రి సమయంలో ఎటువంటి కార్యకలాపాలు జరగకుండా గేట్ లను మూసి వేయాలన్నారు.. అనంతరం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం సుందరీకరణ వివరాలను ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు ఫ్లెక్సీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు వివరించారు.. అనంతరం ముఖ్యమంత్రి పార్కు లో చెట్టును నాటారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్, న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యన్. యం.డి ఫరూక్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్ , జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య, ఎమ్మెల్సీ బి.తిరుమల నాయుడు, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యం. కె. వి శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే.యి శ్యామ్ కుమార్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి. పార్థ సారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం గురించి. ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె. వెంకటేశ్వర్లు,

కర్నూలు ,:- కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ గారి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ లో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు స్వచ్ఛ ఆస్పత్రి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు.ఆసుపత్రి ఆవరణలోని న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ దగ్గర మొక్కలు నాటినట్లు తెలిపారు.కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ మాట్లాడుతూ:- ఆసుపత్రి పలు విభాగాలలో శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు అనంతరం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినారు వైద్య విద్యార్థులతో వడ దెబ్బపై అవగాహన నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సిఎస్ఆర్ ఎంఓ డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, రేడియాలజీ హెచ్ ఓ డి, డా.రాధా రాణి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, డా కిరణ్ కుమార్, ఎస్ పి యం డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.అరుణ, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో డిజిటల్ అసిస్టెంట్ మృతి




శ్రీ చక్ర ప్రతినిధి టెక్కిలి మే 17తిరుపతి జిల్లా డక్కిలి మండలం డి ఉప్పరపల్లి గ్రామానికి చెందిన తాటిమల్ల వీరయ్య గుండెపోటుకు గురై,మరణించిన సంఘటన శుక్రవారం నాడు అర్ద రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే,డక్కిలి మండలం వడ్డేపల్లి గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న తాటిమల్ల వీరయ్యకు, శుక్రవారం అర్ధరాత్రి గుండె పోటుకు గురై మరణించడం జరిగింది. ఇతనికి భార్య ఒక బాబు ఉన్నారు,ఈసందర్భంగాకుటుంబసభ్యులుమాట్లాడుతూ అందరితో సంతోషంగా ఉండేవాడని, విధులలో కూడా నిజాయితీగా పనిచేసే వాడని, వారు తెలిపారు. వీరయ్య మృతి పట్ల తోటి సిబ్బంది విచారం వ్యక్తం చేసారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు



శ్రీ చక్ర ప్రతినిధి రాపూరు మే 17ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, శనివారం నాడు రాపూరు రేంజ్ అటవీశాఖఅధికారి పందిళ్ళ రవీంద్రబాబు, ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను,మంచినీటి చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతమైన సందర్భంగా, స్వచ్ఛంధ్ర లో భాగంగా ప్రయాణికులు మరియు స్థానికుల దాహం తీర్చేందుకు గాను,రాపూరు లోని మద్దెల మడుగు కూడలి వద్ద గల అటవీ శాఖ కార్యాలయం వద్ద ఈ త్రాగునీటి చలివేంద్రం ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వన్య ప్రాణుల దాహార్తి తీర్చడం కోసం సాసర్ లో, నీటిని నిల్వ చేయడం జరిగిందని తెలిపారు. ఈ మంచినీటి చలివేంద్రాలను, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి ఖాజా రసూల్,వర ప్రసాద్ చంద్రశేఖర్, సల్మాన్ రాజ్, షఫీ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు


## రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గుర్తింపు



శ్రీ చక్ర ప్రతినిధి గూడూరు మే 17తిరుపతి జిల్లా గూడూరు రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. గూడూరు టు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్ పడమర వైపు గల పుట్ ఓవర్ బ్రిడ్జి మెట్ల వద్ద వృద్ధుడు చనిపోయిన ఘటన చోటుచేసుకుంది. టూ టౌన్ యస్సై. గోపాల్ తెలిపిన వివరాలమేరకు మృతుడు గత కొంతకాలంగా రైల్వే స్టేషన్లో బిక్షాటన చేస్తూ కాలాన్ని గడిపేవాడని, అతను కొన్ని రోజులుగా దీర్ఘ కాల అనారోగ్యం తో జీవిస్తున్నాడని,ఆయన తెలియజేశారు. ఇతను శుక్రవారం సాయంత్రం చనిపోయి ఉండవచ్చుని, శవాన్ని మార్చురి రూమ్ కి తరలించడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు

## పేకాట శిబిరంపై దాడి-8 మంది అరెస్టు

కాజులూరు, మే 17(శ్రీచక్ర)కాజులూరు మండలం గొల్లపాలెంలో పేకాట ఆడుతున్నారన్న ముందస్తు సమాచారంతో గొల్లపాలెం పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి 8 మంది పేకాటరాయిళ్ళులను అదుపులో తీసుకున్నారు. ఈ మేరకు శనివారంకాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఆదేశాలతో గొల్లపాలెం పోలీసులు పేకాట ఆడుచున్న వారిపై దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 8 మందిని అరెస్ట్ చేసి7,400 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నారు. గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఈదాడులు నిర్వహించారు .దీంతోఆయన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# వెంకటగిరి పుర వీధులలో, ఘనంగా తిరంగా యాత్ర

శ్రీచక్ర ప్రతినిధి వెంకటగిరి మే 17తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలో శనివారం నాడు వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో, ఆపరేషన్ సింధూర్ ఘన విజయం పై, తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది, వెంకటగిరి పురవీధులలో, భారత వీర జవాన్, మురళి నాయక్ చిత్రపటాన్ని చేతపట్టుకుని, పట్టణ ప్రజలందరూ మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అణిచివేయాలని, తిరంగాయాత్రను ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, పహాల్గంలో జరిగిన దాడికి ప్రతీకారంగా, పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించింది, భారత దేశ జవాన్లు, ఆపరేషన్ సింధూర్ పేరిట, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో, పాకిస్తాన్ పై యుద్ధాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ ఉగ్రవాదం పై జరిగిన యుద్ధంలో భారతదేశం విజయం సాధించిన నేపథ్యంలో, తిరంగా యాత్రను పట్టణ పురవీధులలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు, ప్రతి ఒక్క జవాను వారి ప్రాణాలను తెగించి, దేశం కోసం పోరాడారని అన్నారు, ఇటువంటి







నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్కు చెందిన మురళి నాయకుని పోగొట్టుకోవడం చాలా బాధాకరమన్నారు,అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మురళి నాయక్ కు,సంతాపం తెలియజేశామన్నారు. అనంతరం వెంకటగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఎస్ ఎస్ ఆర్ నాయుడు మాట్లాడుతూ, పాకిస్తాన్లో ఉన్నటువంటి ఉగ్రవాదులను పూర్తిగా ఏరి వేసే విధంగా, మన భారత ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకుందన్నారు, అంతేకాకుండా సింధు జలాలను సైతం ఆపివేసి, పాకిస్తాన్ను తీవ్రంగా గాయపరిచామని అన్నారు, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా, పాకిస్తాన్ పట్ల భారతదేశ కఠినంగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఇటువంటి, ఘటనలు పునరావృతం కాకుండా, పాకిస్తాన్ పై కఠినంగా వివరించాలని ఆయన కోరారు, వెంకటగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ద్వారా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌక ర్యం...,

### తిరుపతి జిల్లా టీడీపీ పార్టీ కార్యదర్శి తూపిలి.రాధా కృష్ణా రెడ్డి

కోట మే 17 (శ్రీచక్ర): ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం నుండి నవ్యాంధ్రలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించడం ద్వారా నాలుగవ సూపర్ సిక్స్ పథకాన్ని అమలు చేసినట్లు అవుతుందన్నారు. గత ఏడాది దీపావళి సందర్భంగా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత పథకాన్ని ప్రారంభించినందున,వచ్చే జూన్ 12వ తేదీన రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం,రాష్ట్రంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా వారందరికీ 15 వేల రూపాయల ఇచ్చే తల్లికి వందనం పథకాలు ప్రారంభం కాబోతున్నందున ఆగస్టు 15వ తేదీ ప్రారంభించబోయే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంతో కలిపి సూపర్ సిక్స్ పథకాలలో నాలుగు హామీలు అమలు చేసినట్లు అవుతుందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ద్వారా రాష్ట్రంలో 25 లక్షల మంది మహిళలు ప్రతిరోజు ప్రయాణం చేసే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం అంచనాకి వచ్చిందని ఆ మేరకు అదనపు బస్సులు అందుబాటులో ఉంచేందుకు కూడా చర్యలు తీసుకోబోతుందన్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని గతంలో ప్రారంభించిన తెలంగాణ కర్ణాటకలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు పర్యటించి అక్కడి పథకం అమలు తీరుతెన్నులను గమనించి పథకం అమలులో అక్కడ ఎదురైన ఇబ్బందులు ఎదురుకాకుండా ముందు జాగ్రత్త తీసుకుంటూ ప్రణాళికాబద్ధంగా కూటమి ప్రభుత్వ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు పథకం ప్రారంభం కాబోతుందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ద్వారా లక్షమంది మహిళలకు నిలిపివేయబడిన వితంతు ఒంటరి మహిళ పింఛన్లను కూడా జూన్ 12వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందన్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వం విధ్వంసకర,అవినీతి, అరాచక,అక్రమ పాలనతో పాటు పది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసినందున



ఆ అప్పులకు వడ్డీ కట్టడమే పెనుభారంగా మారిన నేపథ్యంలో అనుభవజ్ఞుడు, దూరదృష్టి కలిగిన అభివృద్ధి ప్రదాత, సంక్షేమ దాత,నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం దశలవారీగా సూపర్సిక్స్ పథకాలతో పాటు మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించబోతున్నందున ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధినేత నారా చంద్రబాబు నాయుడునిరాష్ట్రప్రజలందరూ ఆశీర్వదించాలని రాధాకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ సింధూర ద్వారా పాకిస్తాన్ కు బుద్ధిచెప్పిన భారత సైనికులు

**- ఉగ్రవాదాన్ని ప్రతిఒక్కరు వ్యతిరేకించాలి.**
**-కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ.**

భీమవరం మే 17 శ్రీ చక్ర. ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంత మయ్యాయని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మ అన్నారు పహల్గాం ఉగ్రవాద చర్యలకు ప్రతీకారంగా పాకిస్తాన్ పై భారత్ చేసిన ఆపరేషన్ సింధూర్ దాడులు విజయవంతమైన సందర్భంగా శనివారం భీమవరం పట్టణంలో వీసాకోడేరు వంతెన వద్ద నుండి జువ్వలపాలెం రోడ్డులోని అల్లూరి సీతారామరాజు స్మృతివనము వరకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా ఎస్పీ అద్వాన్ నయాం అస్మి , ఏ పి ఐ ఐ సి చైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గం స్థాయిలో రాజకీయాలకు అతీతంగా వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర వేలాదిమంది పౌరరులతో నిర్వహించడం జరిగిందన్నారు. పహాల్గంలో టూరిస్టులు పై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడి అనంతరం ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ పై భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పెద్ద ఎత్తున ప్రపంచ దేశాల నుండి మద్దతు లభించింది అన్నారు. ఈ చర్య పెద్ద ఎత్తున విజయవంతమైనదని అన్నారు. భారత్ పై దాడులకు పాల్పడితే ఏ విధముగా భారత ప్రభుత్వం స్పందన ఉంటుందో ప్రపంచ దేశాలుకు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ రోజున భారతదేశనీ ప్రపంచంలో ఐదవ ఆర్థిక






శక్తిగా ఉందని రాబోయే కాలంలో మూడవ ఆర్థిక శక్తిగా ఎదగబోతుందని అన్నారు. ఈ అభివృద్ధిని చూడలేక కొన్ని దేశాలు భారత మీద ఒత్తిడి చేయాలని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పహాల్గానీ దాడులలో ప్రాణాలు కోల్పోయిన టూరిస్టుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు చెందిన వారు ఇద్దరు ఉన్నారని వారిలో కావలికి చెందిన మధుసూదన రావు భార్య మీనాక్షి ప్రసన్న ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు. ఒక మహిళగా ఆమె మాట్లాడిన మాటలలో మేము భర్తలను కోల్పోయాము మా భర్తలను టార్గెట్ చేసి మా నుదుటున సింధూరాన్ని చెరిపేసినటువంటి పాకిస్తాన్ ఉగ్రవాదులు శిబిరాలు మీద ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో తీసుకున్న చర్యలకు గర్వపడుతున్నామని చెప్పారన్నారు. ఆమె చెప్పిన మాటలకు నా మనసు జలదరించిందని అన్నారు. వారికి ఎప్పుడు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని అన్నారు. రాబోయే రోజులలో భారత్ పై ఇలాంటి చర్యలు పాల్పడే వారిపై తీవ్రమైన చర్యలు ఉంటాయని ప్రపంచానికి తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ చర్యలలో భారతదేశం ప్రయోగించిన ఆయుధాలు ప్రపంచంలో అత్యుత్తమమైన పరిణామాలు, క్వాలిటీ కలిగిన ఆయుధాలుగా ప్రపంచానికి ప్రస్ఫుటమైనదని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మరియు పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత దేశం ఐక్యత చాటడం కోసం భారతదేశ యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు తిరంగా యాత్ర వేలాదిమందితో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల కంటే ఐక్యతకు, న్యాయానికి, ధర్మానికి, నిబద్ధతకు మారుపేరు భారతదేశమన్నారు. పాకిస్తాన్ చేసిన దురాగతలను అరికట్టడానికి భారతదేశం కృత నిశ్చయంతో ఉంటుందని ప్రపంచ దేశాలకు భారతదేశము ఆదర్శమని ఆయన అన్నారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ, ఏపీ ఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్లు కోటికలపూడి గోవిందరావు, మెరగాని నారాయణమ్మ, టిడిపి, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణ పౌరులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" కార్యక్రమం. కార్యాలయ ప్రాంగణాన్ని సిబ్బందితో కలిసి సిద్ధం చేసిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,.

భీమవరం మే 17 శ్రీ చక్ర పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం కార్యాలయ ఆవరణలో పరిశుభ్రతను నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ ప్రాంగణంలో ఎస్పీ,అద్నాన్ నయీం అస్మి ,. సిబ్బందితో కలిసి స్వయంగా చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా చాలావరకు అనారోగ్యాలను మన దరి చేరకుండా చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా తమ గృహాలను ఏ విధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన కార్యాలయ పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, వాతావరణ పరిరక్షణ మరియు సమాజ శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని





పూర్తిగా నిషేధించి, గుడ్డ సంచులు వాడాలని తెలిపారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో సైతం ప్రతినెల మూడవ శనివారం స్టేషన్ అధికారులు సిబ్బంది సంబంధిత స్టేషన్లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.పుల్లారావు డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) డి.సురేష్ ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.వెంకట్రావు ఇతర పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# కారుకు డెంట్.. సోదరుడిపై రోహిత్ శర్మ సీరియస్..





న్యూఢిల్లీ : రోహిత్ శర్మతన సోదరుడు విశాల్‌పై కాస్త సీరియస్ అయ్యాడు. అతనికి ఇష్టమైన కారుకు డెంట్ కావడంతో.. ఆ కోపాన్ని వ్యక్తం చేశాడు. ఈ ఘటన వాంఖడే స్టేడియంలో జరిగింది. రోహిత్ శర్మ పేరటి వాంఖడే స్టేడియంలో ఓ కొత్త స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం దానికి ఓపెనింగ్ సెర్మనీ చేశారు. ఆ కార్యక్రమంలో రోహిత్ ఫ్యామిలీ పాల్గొన్నది. అయితే స్టాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ముగిసిన తర్వాత ఇంటికి వెళ్తున్న సమయంలో కారు పార్కింగ్ ఏరియాలో రోహిత్ శర్మ ఆగ్రహానికి గురయ్యాడు.కారు వెనుక భాగంలో సొట్ట పడడంతో.. ఆ ప్రాంతాన్ని చూపిస్తూ సోదరుడు విశాల్‌పై రోహిత్ సీరియస్ అయ్యాడు. యే క్యా హై అంటూ కోపంగా అడిగాడు. అయితే రివర్స్ సమయంలో అలా జరిగినట్లు విశాల్ చెప్పాడు. సోదరుడు ఇచ్చిన జవాబుతో మరింత కోపానికి గురైన రోహిత్.. ఎవరి వల్లా , నీ వల్లే ఇదంతా జరిగిదంటూ విశాల్‌పై సీరియస్ అయ్యాడు. రోహిత్ శర్మ పేరెంట్స్ గురునాథ్, పూర్ణిమా శర్మ, భార్య రితికా సజ్‌దే కూడా అక్కడే ఉన్నారు. ఈ ఘటనకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది.

# భారత క్రికెట్ జట్టు టెస్టు కెప్టెన్సీ గిల్‌కేనా.. గంభీర్‌తో 5 గంటల భేటీ మతలబు అదేనా..?



భారత స్టార్ బ్యాటర్ హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ ఇంగ్లండ్ పర్యటనకు ముందు తన టెస్ట్ కెరీర్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించడంతో తదుపరి కెప్టెన్ ఎంపిక కోసం బీసీసీఐ సెలక్షన్ కమిటీ తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో కెప్టెన్ రేసులో ముందు వరుసలో ఉన్న శుభ్‌మాన్ గిల్ . హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో ఏకంగా ఐదు గంటలపాటు భేటీ అయినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా మే 6న వాంఖడే స్టేడియంలో గిల్‌తో మాట్లాడాడు. నూతన టెస్ట్ కెప్టెన్ ఎంపిక కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఈ కీలక భేటీలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రోహిత్ శర్మ మే 7న తన టెస్ట్ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటి నుంచి తదుపరి కెప్టెన్ రేసులో శుభ్‌మాన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. జూన్ 20న మొదలయ్యే ఇంగ్లండ్ టూర్‌తో భారత టెస్టు జట్టు కొత్త కెప్టెన్ ప్రయాణం ప్రారంభం కానుంది. కానీ ఇప్పటివరకైతే అధికారికంగా ఇంకా ఎవరి పేరును ఖరారు చేయలేదు.ఇలాంటి సమయంలో శుభ్‌మాన్ గిల్ టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌ను ఢిల్లీలోని అతడి నివాసంలో కలిసినట్లు సమాచారం. ఏకంగా ఐదు గంటలపాటు వీరి భేటీ జరిగినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ తన రిటైర్‌మెంట్ ప్రకటించడానికి ఒకరోజు ముందు అంటే మే 6న కూడా ఐపీఎల్ మ్యాచ్ అనంతరం బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వాంఖడే స్టేడియంలో గిల్‌తో ముచ్చటించాడు. ఈ రెండు భేటీలు క్రికెట్ వర్గాల్లో చర్చకు దారితీశాయి. అయితే ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం బీసీసీఐ శుభ్‌మాన్ గిల్‌ను టీమిండియా భవిష్యత్తు కెప్టెన్‌గా చూస్తోంది.ఈ ఐపీఎల్‌లో ప్రస్తుతం పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్న గుజరాత్ టైటాన్స్‌ను ఒక కెప్టెన్‌గా శుభ్‌మాన్ గిల్ అద్భుతంగా నడిపిస్తున్నాడు. ఒక బ్యాటర్‌గానూ రాణిస్తున్నాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐ అధికారులు గిల్ మీద సానుకూల దృక్పథంతో ఉన్నట్లు సమాచారం. ఇదిలావుంటే కొందరు టీమిండియా మాజీ దిగ్గజాలు మాత్రం బుమ్రా వైపు మొగ్గు చూపుతున్నారు. రవిచంద్రన్ అశ్విన్ అనూహ్యంగా సీనియర్ ప్లేయర్ అయిన రవీంద్ర జడేజాను కెప్టెన్‌గా చేస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తంచేశాడు.ఏది ఏమైనప్పటికీ టీమిండియా టెస్టు జట్టు కొత్త కెప్టెన్ ఎవరనే విషయంలో ఉత్కంఠ ఇంకొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది. అధికారికంగా బీసీసీఐ ఈ విషయాన్ని ఎప్పుడు ప్రకటిస్తుందా అని అభిమానులు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు.

# ముంబై టీమ్‌లో బెయిర్‌స్టో



ముంబై: ఐపిఎల్‌లో భాగంగా జరిగే మి గిలిన మ్యాచుల కో సం ముంబై ఇండియన్స్ జానీ బెయిర్ స్టో, రిచర్డ్ గ్లీసన్‌ల ను జట్టులోకి తీసుకొంది. ర్యాన్ రికెల్టన్, వి ల్ జాక్స్ స్థానాల్లో వీరు జట్టులోకి రానున్నారు. ఈ విషయాన్ని ముంబై ఇండియన్స్ యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, భారత్, పాకిస్థాన్ దే శాల మధ్య నెలకొన్న ఉద్రిక్తల కారణంగా ఐపిఎల్‌ను అ ర్ధాంతరంగా వాయిదా వేసిన సంగతి తెలిసిం దే. ఇరు దేశాల మధ్య స యోధ్య కుదిరి ఉద్రిక్తలు తొలగి పోవడంతో శనివారం నుంచి ఐపిఎల్ పునఃప్రారంభం అవుతున్న సంగతి తెలిసిందే. ఐపిఎల్ తిరిగి ప్రారంభమవుతున్నా కొంత మంది విదేశీ క్రికెటర్లు అందుబాటులో ఉండడం లేదు. ఇలాంటి స్థితిలో ఆయా ఫ్రాంచైజీలు కొత్త ఆటగాళ్లను జట్టులోకి తీసుకుంటున్నాయి. తా జాగా ముంబై టీమ్ బెయిర్‌స్టో, రిచర్డ్‌లకు చోటు కల్పించింది.

# కెప్టెన్సీ ఇవ్వనందుకేనా.. రిటైర్మెంట్?



ముంబై: భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మరి కొన్నేళ్ల పాటు టెస్టు క్రికెట్ ఆడే సత్తా ఉన్నప్పటికీ కోహ్లి గుడ్‌బై చెప్పేయడం సర్వత్రా చ ర్చనీయాంశంగా మారింది. టెస్టుల్లో తనకు తిరిగి కెప్టెన్సీ అప్పగించాలని కోహ్లి బిసిసిఐ పెద్దలను కోరాడు. ఆస్ట్రేలియా సిరీస్ మధ్యలోనే కోహ్లి ఈ విషయాన్ని బిసిసిఐ దృష్టికి తీసుకెళ్లాడని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. బిసిసిఐ కూడా సారథ్య బాధ్యతలు అప్పగిస్తామని కోహ్లికి హా మీ ఇచ్చినట్టు సమాచారం. కానీ ఉన్నట్టుండి ఈ విషయంలో బిసిసిఐ తన వై ఖరీని మార్చుకుంది. జట్టు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని యు వ ఆటగాడిని కెప్టెన్‌గా నియమించాలని భావిస్తున్నట్టు తెలిసింది. రోహిత్ శర్మ టెస్టు కెప్టెన్సీ నుంచి తప్పుకోవడంతో ఇంగ్లండ్ సిరీస్‌లో తనకు సారథ్య బాధ్యతలు అప్పగిస్తారనే నమ్మకంతో ఉన్న కోహ్లికి బిసిసిఐ పెద్దలు మొం డిచెయ్యి చూపడంతో అతను రిటైర్మెంట్ నిర్ణయం తీసుకున్నాడని జాతీయ మీడియాలో వార్తలు వెల్తువెత్తాయి.గతంలో కోహ్లి సారథ్యంలో టీమిండి యా టెస్టుల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విషయం తెలిసిందే. అయితే కోహ్లి కెప్టెన్సీ నుంచి తనంతట తానే తప్పుకుని రోహిత్‌కు సారథ్య బాధ్యత లు అప్పగించాలని బిసిసిఐకి సూచించాడు. అతను చెప్పినట్టే బిసిసిఐ రోహిత్‌కు పగ్గాలు అప్పగించింది. రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో కెప్టెన్సీ బాధ్యతలు తనకు అప్పగించాలని కోహ్లి బిసిసిఐ పెద్దలను కోరాడు. ప్రస్తుతం జట్టులో అందరూ జూనియర్లే ఉన్నారని వారి సారథ్యంలో తాను ఆడలేనని, తనకే పగ్గాలు ఇవ్వాలని కోరాడు. కానీ దీనికి బిసిసిఐ నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో టెస్టులకు వీడ్కోలు పలకడమే మంచిదని భావించినట్టు తెలిసిందే. అయితే ఈ విషయంలో బిసిసిఐ నుంచి కానీ, కోహ్లి నుంచి కానీ ఎలాంటి వివరణ రాలేదు.

# ఇంగ్లాండ్ టూర్‌కు భారత జట్టు ప్రకటన.. కోచ్ గంభీర్ కాదు!

ఇంగ్లాండ్ పర్యటనకు 20 మంది సభ్యులతో కూడిన ఇండియా-ఏ జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి శుక్రవారం ప్రకటించింది. ఈ పర్యటనలో ఇండియా-ఏ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ పర్యటనకు భారత మాజీ క్రికెటర్ హృషికేశ్ కనిత్కర్‌ను టీమిండియా కోచ్‌గా నియమించారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు గొప్ప అవకాశంగా ఉంటుంది. ఇంగ్లాండ్ సవాలుతో కూడిన పరిస్థితులు వారికి భవిష్యత్‌లో అవకాశాలను కల్పించనున్నాయి.హృషికేశ్ కనిత్కర్ ఇండియా-ఏ జట్టుకు కోచ్ కావడం గురించి ఓ సీనియర్ జర్నలిస్ట్ వెల్లడించారు. బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు హృషికేశ్ కనిత్కర్ గురించి మాట్లాడుతూ... ఆయనకు ఆటగాళ్లతో కలిసి పనిచేయడంలో మంచి అనుభవం ఉందని చెప్పుకొచ్చారు. కనిత్కర్ వ్యూహాత్మక ఆలోచన జట్టుకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. హృషికేష్ కనిత్కర్ కోచింగ్ ఇంగ్లాండ్ పరిస్థితులలో భారత ఆటగాళ్లకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు.భారత్ తరఫున రెండు టెస్టులు, 34 వన్డేలు ఆడిన హృషికేశ్ గత కొన్ని సంవత్సరాలుగా మహిళల క్రికెట్‌లో కోచ్‌గా ముఖ్యమైన పాత్ర పోషించారు. హృషికేశ్ కనిత్కర్ 2023 టీ20 ప్రపంచ కప్‌లో భారత మహిళల జట్టుతో బ్యాటింగ్ కోచ్‌గా కూడా పని చేశాడు. హృషికేశ్ కనిత్కర్ శిక్షణలో, క్రీడాకారుల సాంకేతికత, మానసిక బలంలో అద్భుతమైన మెరుగుదల కనిపించింది.2025 జూన్-జులైలో ఇండియా ఏ జట్టు ఇంగ్లాండ్ పర్యటనకు ప్రతిపాదించబడింది. దీనిలో జట్టు నాలుగు రోజుల మ్యాచ్‌లు, పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడాలి. ఈ పర్యటన లక్ష్యం యువ ఆటగాళ్లను అంతర్జాతీయ క్రికెట్ స్థాయికి సిద్ధం చేయడం. హృషికేశ్ కనిత్కర్ కోచ్‌గా ఉండటంతో ఈ పర్యటనలో భారత యువ జట్టు అద్భుతంగా రాణిస్తుందని, సీనియర్ జట్టులో స్థానం సంపాదించడానికి బలమైన అడుగు వేస్తుందని భావిస్తున్నారు.




ఇంగ్లాండ్ పర్యటనకు ఇండియా-ఏ జట్టు ఇదే..

అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురేల్(వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్, ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), మానవ్ సుతార్, తనుష్ కోటియన్, ముకేష్ కుమార్, ఆకాష్ దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్ పాండే, హర్ష్ దూబే.

అశ్విన్, రోహిత్, కోహ్లీ.. అతడి ఒత్తిడి వల్లే!”అశ్విన్, రోహిత్, కోహ్లీ.. అతడి ఒత్తిడి వల్లే!”

ఇండియా ఏ జట్టు పూర్తి షెడ్యూల్


మే 30-జూన్ 2 : ఇంగ్లాండ్ లయన్స్ వర్సెస్ ఇండియా ఏ, కాంటర్బరీ.

జూన్ 6-జూన్ 9: ఇంగ్లాండ్ లయన్స్ వర్సెస్ ఇండియా ఏ, నార్తాంప్టన్.

జూన్ 13-జూన్ 16: ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్‌లు, బెకెన్‌హామ్.

# టైటిల్ ఆ జట్టుదే: సురేశ్ రైనా

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) విజేతగా నిలుస్తుందని సురేశ్ రైనా జోస్యం చెప్పాడు. ఈ ఏడాది ఆర్‌సీబీ మెరుగైన ప్రదర్శన చేస్తుందని తెలిపాడు. ముఖ్యంగా ఆ జట్టు బౌలింగ్ విభాగం అద్భుతంగా రాణిస్తుందని కొనియాడాడు. ఐపీఎల్ 2025 బ్రేక్ ఆర్‌సీబీ మూమెంటమ్‌ను దెబ్బతీయలేదన్నాడు. భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా వారం పాటు వాయిదా పడిన ఐపీఎల్ 2025 సీజన్ మరికొద్ది గంటల్లో తిరిగి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.బెంగళూరు వేదికగా కేకేఆర్, ఆర్‌సీబీ మధ్య నేడు(శనివారం)జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ 2025 సీజన్ రీస్టార్ట్ కానుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్ షోలో మాట్లాడిన సురేశ్ రైనా.. ఆర్‌సీబీకి టైటిల్ గెలిచే అవకాశాలు ఉన్నాయని చెప్పాడు. ఐపీఎల్ బ్రేక్ ఆర్‌సీబీ జైత్రయాత్రను అడ్డుకోలేదని అభిప్రాయపడ్డాడు.'ఈ సారి ఆర్‌సీబీకి టైటిల్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఆర్‌సీబీ ఈ సీజన్‌లో అద్భుతంగా ఆడుతోంది. చిన్నస్వామి మైదానంలో 150, 136 పరుగుల స్వల్ప లక్ష్యాలను కాపాడుకుంటుంది. ముఖ్యంగా వారి బౌలింగ్ విభాగం జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తుంది. కొత్త కెప్టెన్ రజత్ పటీదార్ ఇప్పటికే చెన్నై సూపర్ కింగ్స్‌ను రెండు సార్లు ఓడించాడు. చెన్నై గడ్డపై గెలవడంతో పాటు సొంతగడ్డపై సీఎస్‌కేను ఆర్‌సీబీ ఓడించింది. ఈ ఫలితాలనే ఆర్‌సీబీ బలాన్ని తెలియజేస్తున్నాయి. వారి డ్రెస్సింగ్ రూమ్ కూడా చాలా సానుకూలంగా ఉంది. ఇవే ఆ జట్టు టైటిల్‌కు చేరువైందనే సంకేతాలు ఇస్తున్నాయి. ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ కూడా అదరగొడుతున్నాయి. కానీ ఈ ఏడాది విరాట్ కోహ్లీ 18 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరపడొచ్చు.'అని సురేశ్ రైనా చెప్పుకొచ్చాడు.ఆరెంజ్ క్యాప్ జాబితాలో ఆటగాళ్ల మధ్య 10 పరుగుల వ్యత్యాసమే ఉందని, సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా రాణిస్తున్నాడని రైనా కొనియాడాడు. 'ఆరెంజ్ క్యాప్ జాబితాలోని ఆటగాళ్ల మధ్య 2, 8, 10 పరుగుల వ్యత్యాసం మాత్రమే ఉంది. సూర్యకుమార్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించాలి. అతను ఓపెనర్ కాకున్నా.. లోయరార్డర్‌లో బ్యాటింగ్ చేసి ఆరెంజ్ క్యాప్ హోల్డర్ జాబితాలో పోటీ పడుతున్నాడు. సూర్యను మూడో స్థానంలో ఆడించడం మొదలు పెట్టినప్పటి నుంచి ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ విభాగం బలంగా మారింది. నెంబర్ 3 బ్యాటర్ మ్యాచ్‌లను ముగిస్తే.. ఆరెంజ్ క్యాప్ కాదు.. టైటిల్ కూడా దక్కుతుంది.'అని సురేశ్ రైనా చెప్పుకొచ్చాడు.






# కాల్చిన మొక్కజొన్న తింటున్నారా? ఒక్కసారి ఈ విషయాలు తెలుసుకోండి.



వర్షాకాలంలో వేడివేడి కాల్చిన మొక్కజొన్న తినడం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది కదా! కానీ, దీని వెనుక దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు మీకు తెలుసా? కాల్చిన మొక్కజొన్నలో పుష్కలంగా ఉండే పోషకాలు మన శరీరానికి ఎన్నో మేలు చేస్తాయి. ఇది పౌష్టికమైన ఆహారంగా మాత్రమే కాకుండా, రుచికరమైన తినుబండారంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఇది విటమిన్లు, ఖనిజాల కలయికతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. 1. అధిక మోతాదులో ఫైబర్ కాల్చిన మొక్కజొన్నలో మేలైన పీచ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపడంలో కూడా ఇది సహాయపడుతుంది. దీనిలో ఐరన్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనతను నివారిస్తుంది. “పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?” 2. హృదయ ఆరోగ్యానికి మేలు ఇందులో ఉండే మంచి కొవ్వులు, ఫైటోన్యూట్రియెంట్లు రక్తనాళాల కాఠిన్యాన్ని తగ్గిస్తాయి. ఇది హృదయ సంబంధ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. మొక్కజొన్నలో ఉన్న సహజ కార్బోహైడ్రేట్లు శరీరానికి వెంటనే శక్తిని అందిస్తాయి. ఇది ప్రత్యేకంగా శారీరకంగా శ్రమ చేసే వారికి ఎంతో ఉపయోగకరం. 3. యాంటీ ఆక్సిడెంట్లు మొక్కజొన్నలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నిరోధించి, వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తాయి. చర్మానికి ఆరోగ్యకరమైన కాంతి అందించడంలో కూడా ఇది సహాయపడుతుంది. కాల్చిన మొక్కజొన్నలో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉన్నాయి. ఇవి ఎముకలను బలంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. 4. రోగ నిరోధక శక్తి పెంపు కాల్చిన మొక్కజొన్నలో విటమిన్ సి (ఎతిబిజీఎతిని అ) ఎక్కువగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలపరచడంలో సహాయపడుతుంది. దీనిలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. షుగర్ రోగులు దీన్ని మితంగా తీసుకుంటే లాభపడతారు. “పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?”వారి గుడిలో గందరగోళం సృష్టించిన దుండగులు.. కఠినంగా శిక్షించాలని డిమాండ్ । ౯నివతినిటతిజీ 5. బరువును అదుపులోకి కాల్చిన మొక్కజొన్నలో తక్కువ కేలరీలు ఉంటాయి. ఇది పొట్ట నిండిన భావనను కలిగిస్తే, బరువు తగ్గే ప్రణాళికలో ఉన్నవారికి ఇది సరైన ఆహారంగా మారుతుంది. అయితే వీటిని మితంగానే తీసుకోవడం ఆరోగ్యకరం. కానీ కొన్నిసార్లు మొక్కజొన్న తిన్నప్పుడు పీచు మోతాదుతో జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. కాల్చిన మొక్కజొన్న పౌష్టిక విలువలతో నిండిపోయి ఉంటుంది. ఇది ఆరోగ్యం మెరుగుపరచడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జ్యూసులు, స్నాక్స్ స్థానంలో కాల్చిన మొక్కజొన్నను తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఉత్తమ ఎంపిక. మొక్కజొన్నను పిండి చేసి, దోసెలు, ఇడ్లీలు తయారు చేయవచ్చు.

# పొట్టు మినపప్పును పక్కన పెట్టేస్తున్నారా? అయితే ఎంత నష్టపోతున్నారో తెలుసా?



పొట్టు మినపప్పు, అనగా గింజ తొక్కు తొలగించకుండా ఉంచిన మినపప్పు. ఈ పొట్టు మినపప్పు కు భారతీయ ఆహారంలో ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ఇది ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే పప్పులలో ఒకటిగా గుర్తించబడింది. పప్పుల శ్రేణిలో రుచికరమైన వంటకాలకు ఇది వాడుతారు. ఇది పోషక పదార్థాల్లో సమృద్ధిగా ఉండి ఆరోగ్యాన్ని పెంపొందించడంలో సహాయప డుతుంది. సంప్రదాయ వంటకాలలో దీనికి విశేష స్థానం ఉంది. పొట్టు మినపప్పులో ఉండే పోషకాలు శరీర కండరాల అభివృద్ధి కోసం అత్యవసరమైన ప్రోటీన్లు సమృద్ధిగా ఉన్నాయి. జీర్ణశక్తి కోసం దీనిలో ఉన్న ఆహార ఫైబర్ ఉపయోగ పడుతుంది. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. దీనిలో ఉండే క్యాల్షియం, మెగ్నీషియం, ఎముకల ఆరోగ్యానికి పెంపొ ందిస్తాం ఋ.ముఖ్యంగా ః విటమిన్లు, శక్తిని అందించడంలో, మెదడు కార్యకలాపాలను పెంపొం దించడంలో తోడ్పడతాయి. గాల్‌బ్లాడర్‌లో స్టోన్స్ ఎందుకు ఏర్పడతాయి..? సర్జరీ తప్పనిసరా..?” పొట్టు మినపప్పు ప్రయోజనాలు 1. జీర్ణశక్తి మెరుగుదల పొట్టు మినపప్పులో ఫైబర్ అధికంగా ఉండడం వలన జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. పేగుల్లో వ్యర్థాలను సులభంగా బయటకు పంపే విధంగా ఇది సహాయపడుతుంది. 2. రక్తహీనత నివారణ ఐరన్ అధికంగా ఉండటం వలన రక్తహీనత సమస్యతో బాధపడే వారికి ఇది మంచిదిగా పనిచేస్తుంది. గర్భిణీ స్త్రీలు కూడా దీనిని తీసుకోవడం వల్ల ఉపయోగాలు పొందవచ్చు. 3. శక్తి పెంపొందిస్తుంది. ప్రోటీన్ ఎక్కువగా ఉండడం వలన శక్తి వినియోగానికి, కండరాల బలవృద్ధికి ఉపయోగపడుతుంది. క్రమం తప్పకుండా పొట్టు మినపప్పు వాడటం వలన శరీరం శక్తివంతంగా ఉంటుంది. “దోసకాయ తింటున్నారా? అయితే ఇవి తెలుసుకోండి!” 4. చర్మ ఆరోగ్యం పొట్టు మినపప్పులో ఉండే పోషకాల వల్ల చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది చర్మ కణాల పునరుద్ధరణకు సహాయపడుతుంది. ఇందులో ఉన్న కల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వానికి పెంపొందిస్తాయి. 5. రక్తపోటు నియంత్రణ పొట్టు మినపప్పులో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అంతే కాకుండా పొట్టు మినపప్పులో ఉండే బి-విటమిన్లు , ఇతర ఖనిజాలు మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఇది మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. 6. హృదయ ఆరోగ్యం ఫైబర్ అధికంగా ఉండటం వలన పొట్టు మినపప్పు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. “మతిమరుపును తగ్గించే ఆయుర్వేద మూలికలు.. తరచూ తీసుకుంటే..?” ఎలా వాడాలి. పొట్టు మినపప్పును గారెలు, దోశలు వంటి వంటకాలలో వాడవచ్చు. రోజువారీ భోజనంలో చిన్న పరిమాణంలో తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే పొట్టు మినపప్పు వల్ల కలిగే నష్టాలు కూడా ఉన్నాయి. కొంతమందికి పొట్టు మినపప్పు జీర్ణించుకోవడం కష్టంగా ఉంటుంది. మరికొందరికి అలర్జీ కలిగించవచ్చు. ఏది ఏమైనా గాని క్రమం తప్పకుండా పొట్టు మినపప్పును ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# మొటిమలు గిల్లుతున్నారా..?అయితే జరిగేది ఇదే..!

మొటిమలు అనేది చర్మంపై ఏర్పడే చిన్న చిన్న గుండ్రని గడ్డలు. ఇవి చాలా సాధారణమైన చర్మ సమస్య.మొటిమలు ఎందుకు వస్తాయి?మొటిమలు చర్మంపై ఉన్న చిన్న రంధ్రాలు (రోమ కుదుళ్ళు) మూసుకుపోయినప్పుడు ఏర్పడతాయి. ఈ రంధ్రాలలో సేబం అనే నూనె ఉత్పత్తి అవుతుంది. అదనపు సేబం మరియు చనిపోయిన చర్మ కణాలు కలిసి రంధ్రాలను మూసివేస్తాయి. ఈ మూసుకుపోయిన రంధ్రాలలో బ్యాక్టీరియా పెరిగి, మొటిమలు ఏర్పడతాయి. అవి ఎంత బాధించినా వాటిని గిల్లడం మంచిది కాదు. ఎందుకంటే మొటిమలు గిల్లితే చాలా సమస్యలు వస్తాయి. మొటిమలు గిల్లడం వల్ల వచ్చే నష్టాలు: మొటిమలు గిల్లితే చర్మం లోపలికి బ్యాక్టీరియా వెళ్లి ఇన్ఫెక్షన్ అవుతుంది. దీంతో మొటిమలు మరింత పెరిగి, నొప్పి ఎక్కువగా



అవుతుంది.మొటిమలు గిల్లితే మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు కొన్నిసార్లు శాశ్వతంగా ఉండిపోతాయి.మొటిమలను గిల్లితే చర్మం లోపల జలుబు గడ్డలు ఏర్పడతాయి. ఇవి తొలగించడం కష్టం.మొటిమలు గిల్లితే మొటిమల సంఖ్య పెరుగుతుంది. ఇది మొటిమల సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.మొటిమలు గిల్లితే చర్మం మీద చిన్న చిన్న గుంటలు ఏర్పడతాయి. ఇవి చర్మాన్ని ముడతలు పడేలా చేస్తాయి.మొటిమలు వల్ల ఇప్పటికే ఆత్మవిశ్వాసం తగ్గి ఉంటుంది. వాటిని గిల్లితే మరింత బాధపడతారు. “ లోదుస్తులు ధరించి పడుకుంటే అంతే సంగతి..!” మొటిమలను ఎలా నిర్వహించాలి? రోజుకు రెండుసార్లు మంచి ఫేస్ వాష్‌తో ముఖం కడుక్కోవాలి.చాక్లెట్లు, కొవ్వు ఆహారం, ఫాస్ట్ ఫుడ్ తినడం తగ్గించాలి.నీరు శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపిస్తుంది.ఎండలో వెళ్ళేటప్పుడు సన్‌స్క్రీన్ వాడాలి.తగినంత నిద్ర చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.మొటిమల సమస్య తీవ్రంగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించాలి.మొటిమలు గిల్లడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. బదులుగా చాలా నష్టాలు వస్తాయి. కాబట్టి మొటిమలను గిల్లకుండా ఉండటానికి ప్రయత్నించాలి.


# చికెన్ పచ్చడి తింటున్నారా..?



చికెన్ పచ్చడి అంటే తెలుగు వారికి పండుగే! రుచికరమైన చికెన్ ముక్కలు, వేడి మసాలాల కలయిక, ఇంకొంచెం పులుపు – ఇదంతా కలిసి ఒక అద్భుతమైన రుచిని కలిగిస్తుంది. అన్నం, రోటీతో పాటు, ఇది ఎలాంటి భోజనానికి అయినా ఒక అద్భుతమైన అనుబంధం. అంతేకాకుండా, ఇది చాలా రోజులు నిల్వ ఉంటుంది కాబట్టి, ముందుగానే తయారు చేసి పెట్టుకోవచ్చు.అయితే చికెన్ పచ్చడి వల్ల కొన్ని ఆరోగ్య నష్టాలు కూడా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. చికెన్ పచ్చడి తినడం వల్ల వచ్చే నష్టాలు: చికెన్ పచ్చడిలో ఉండే నూనె, మాంసం వల్ల కేలరీలు అధికంగా ఉంటాయి. దీనిని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో కొవ్వు పెరిగి, బరువు పెరగడానికి దారితీస్తుంది.చికెన్ పచ్చడిలో ఉండే మసాలాలు కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. ముఖ్యంగా, అజీర్ణం, గ్యాస్, అల్సర్ వంటి సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలి.కొంతమందికి చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉండవచ్చు. అలాంటి వారు చికెన్ పచ్చడిని తీసుకోవడం వల్ల చర్మం దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు ఎదుర్కోవచ్చు.చికెన్ పచ్చడిలో ఉప్పు అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును పెంచి, హృదయ సంబంధమైన సమస్యలకు దారితీయవచ్చు. చికెన్ పచ్చడిలో ఉండే కొవ్వు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది గుండె జబ్బులు రావడానికి ప్రధాన కారణం. “ఊఎటవతీజీఎజీట: పుట్ట గొడుగుల బిర్యానీలో చికెన్ ముక్కలు..!” జాగ్రత్తలు: పరిమితంగా తీసుకోవాలి: చికెన్ పచ్చడిని పరిమితంగా, వారానికి కొన్ని సార్లు మాత్రమే తీసుకోవాలి.చికెన్ పచ్చడి తయారు చేసేటప్పుడు తక్కువ కొవ్వు గల చికెన్ ఉపయోగించడం మంచిది. ఉప్పును తక్కువగా వాడితే రక్తపోటు సమస్య తగ్గుతుంది.మసాలాలను తక్కువగా వాడితే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. చికెన్ లేదా మసాలాలకు అలర్జీ ఉన్నవారు చికెన్ పచ్చడిని తీసుకోకూడదు. ముగింపు: చికెన్ పచ్చడి ఒక రుచికరమైన వంటకం అయినప్పటికీ, దీనిని అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం. కాబట్టి, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం చికెన్ పచ్చడిని పరిమితంగా తీసుకోవడం మంచిది. గమనిక: ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, మీరు తప్పకుండా మీ వైద్యుడిని సంప్రదించాలి.


# వారానికి రెండుసార్లు కన్నా ఎక్కువ తలస్నానం చేస్తున్నారా..?

తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. తరచూ తలస్నానం చేయడం వల్ల కలిగే నష్టాలు: జుట్టు పొడిగా మారడం: తరచూ షాంపూ వాడటం వల్ల జుట్టులోని సహజ నూనెలు తొలగిపోయి జుట్టు పొడిగా, గరుకుగా మారుతుంది. జుట్టు రాలడం: అతిగా తలస్నానం చేయడం వల్ల జుట్టు రూట్స్ బలహీనపడి జుట్టు రాలడం పెరుగుతుంది. తల చర్మం సమస్యలు: తరచూ షాంపూ వాడటం వల్ల తల చర్మం పొడిబారడం, దురద, మొటిమలు వంటి సమస్యలు తలెత్తుతాయి. “ చికెన్ పచ్చడి తింటున్నారా..?” జుట్టు రంగు మారడం: కొంతమందిలో తరచూ తలస్నానం చేయడం వల్ల జుట్టు త్వరగా తెల్లబడే అవకాశం ఉంది. జుట్టుకు ప్రకాశం తగ్గడం: జుట్టులోని సహజ నూనెలు తొలగిపోవడం వల్ల జుట్టుకు ప్రకాశం తగ్గి మందంగా కనిపిస్తుంది. ఎంత తరచుగా తలస్నానం చేయాలి? జుట్టు రకం: జుట్టు పొడిగా ఉంటే వారానికి రెండు సార్లు, జిడ్డుగా ఉంటే వారానికి మూడు సార్లు తలస్నానం చేయడం సరిపోతుంది. వాతావరణం: వేసవి కాలంలో ఎక్కువగా చెమట పడుతున్నప్పుడు తరచూ తలస్నానం చేయవచ్చు. వ్యాయామం: వ్యాయామం చేసిన తర్వాత తలస్నానం చేయడం మంచిది. ముఖ్యమైన విషయాలు: షాంపూ ఎంపిక: మీ జుట్టు రకానికి తగిన షాంపూను ఎంచుకోవడం ముఖ్యం. నీటి ఉష్ణోగ్రత: వెచ్చని నీటితో తలస్నానం చేయడం మంచిది. చల్లటి నీటితో లేదా వేడి నీటితో తలస్నానం చేయడం వల్ల జుట్టుకు హాని కలుగుతుంది. కండీషనర్ వాడకం: ప్రతిసారి తలస్నానం చేసిన తర్వాత కండీషనర్ వాడటం మంచిది. నూనె మర్దన: వారానికి ఒకసారి నూనె మర్దన చేయడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ముగింపు: తలస్నానం చేయడం చాలా ముఖ్యం అయినప్పటికీ, అతిగా చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి మీ జుట్టు రకం మరియు వాతావరణాన్ని బట్టి తలస్నానం చేయడం మంచిది. “ఎవజీబీబిఎ బితిజూబ: ఈ పండ్లు తింటే వయస్సు గుర్తించలేనంత యవ్వనంగా.. నిత్య నూతనంగా..” ఈ సమాచారం కేవలం సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఏదైనా సమస్య ఉంటే తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించండి.



# వీరింట 64రోజులు అదృష్టలక్ష్మి తాండవం ఖాయం చేసిన బుధుడు!

నవగ్రహాల్లో బుధ గ్రహానికి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. గ్రహాల రాకుమారుడు గా చెప్పే బుధుడు అత్యంత శక్తివంతమైన గ్రహం. ప్రస్తుతం వృశ్చిక రాశిలో కొనసాగుతున్న బుధుడు జనవరి 4వ తేదీ వరకు వృశ్చిక రాశిలోనే సంచారం చేస్తూ కొన్ని రాశుల వారికి అఖండ ధన యోగాన్ని వరంగా ఇస్తున్నాడు. 64 రోజులు బుధ సంచారం సహజంగా ఏ రాశిలో అయినా మూడు వారాలకు మించి సంచరించని బుధుడు ఈసారి వృశ్చిక రాశిలో 64 రోజులు పాటు సంచారం చేస్తున్నాడు. దీంతో కొన్ని రాశుల వారికి ఊహించని ప్రయోజనాలను ఆర్థిక లాభాలను కలిగిస్తున్నాడు . జనవరి నాలుగో తేదీ వరకు బుధ సంచారంతో అదృష్టం కలిసి వచ్చే ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. “కొత్త సంవత్సరంలో పులి పంజాను చీల్చి కోటీశ్వరులయ్యే రాశులు వీరే” వృషభరాశి వృషభ రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ గ్రహ సంచారం కలిసివస్తుంది. జనవరి 4వ తేదీ లోపు వృషభ రాశి వారికి శుభ ఫలితాలు రానున్నాయి. ఆర్థిక సమస్యల నుంచి విముక్తి లభించడమే కాకుండా వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో పురోగతి కనిపిస్తుంది. పెళ్ళికాని వారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. కర్కాటక రాశి కర్కాటక రాశి వారికి వృశ్చిక రాశిలో బుధ సంచారం అదృష్టాన్ని ఇస్తుంది. కర్కాటక రాశి జాతకులకు ఆస్తి, గృహ సంబంధిత విషయాలలో వివాదాలు పరిష్కారం అవుతాయి. వర్తక వ్యాపారాలు చేసే వారికి ఆర్థిక లాభాలు వస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు మీకు మంచి ఫలితాలను ఇస్తాయి. ఉద్యోగ జీవితం ప్రయోజనకరంగా ఉంటుంది.




# దేవర 2 బిగ్ అప్డేట్ !



ఈనెల 20 న యంగ్ టైగర్ ఎన్టీఆర్ బర్త్ డే. పాన్ ఇండియాలో అభిమానులు పెద్ద ఎత్తున సెలబ్రేషన్లు ప్లాన్ చేస్తున్నారు. ఓ పెద్ద పండగలా ఆ రోజును సెలబ్రేట్ చేసుకోవడానికి రెడీ అవుతున్నారు. ప్రతిగా ఆ రోజు 'వార్ -2' సహా 'డ్రాగన్' కి సంబంధించిన అప్ డేట్స్ తోనూ తారక్ ఖుషీ చేసే అవకాశం ఉంది. రెండు ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలు కాబట్టి ఇలాంటి స్పెషల్ ప్లానింగ్ తప్పని సరి.చిత్ర హీరోకు ఆ రకంగా విషెస్ చెప్పడం చాలా కాలంగా ఆచరణలో ఉంది. కానీ కొరటాల మాత్రం మ్యూట్ లో ఉన్నా? కానీ ఆ రోజు ఆయన కూడా బిగ్ అప్ డేట్ ఇవ్వబోతున్నారని సన్నిహిత వర్గాల సమాచారం. 'దేవర 2' చిత్రానికి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందించబోతున్నారుట. అది స్టోరీకి సంబంధిం చిన అప్ డేట్ అయి ఉండొచ్చని తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన 'దేవర' డివైడ్ టాక్ తో ఆడింది.అయినా పాన్ ఇండియాలో బాక్సాఫీస్ వద్ద ఆ సినిమా దూకుడు ఎక్కడా తగ్గలేదు. రివ్యూలు నెగిటివ్ గా వచ్చినా? ఆ ప్రభావం పెద్దగా పడలేదు. అయితే తారక్ 'దేవర2' ని పక్కనబెట్టి కొత్త చిత్రాలు తెరపైకి తేవడంతో 'దేవర 2' లేనట్లేనని ప్రచారం బలంగా జరిగింది. బాక్సాఫీస్ లెక్కలన్నీ తప్పులు తడక కాబట్టే తారక్ ఇలాంటి నిర్ణయం తీసుకున్నాడని ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని తారక్ ఖండించాడు.'దేవర 2' కచ్చితంగా ఉటుందని...తామే కావాలని కొంత గ్యాప్ తీసుకుంటున్నట్లు ప్రకటించడంతో క్లారిటీ వచ్చింది. కంటున్యూగా కొరటాల కూడా రెండవ భాగం మరింత బలంగా ఉంటుందని స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. ఇదంతా జరిగి కొన్ని నెలలవుతుంది. 'దేవర' రిలీజ్ నుంచి కొరటాల రెండవ భాగం స్టోరీ పనుల్లోనే బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో స్టోరీకి సబంబంధించి ఓ కొలిక్కి రావడంతో తారక్ బర్త్ డేకి అప్డేట్ ఇచ్చే ప్లాన్ లో ఉన్నట్లు తెలుస్తోంది.


# విజయ్ దేవరకొండ: ఫిల్మ్‌ఫేర్ మాస్ ఎలివేషన్స్!

టాలీవుడ్‌లో మాస్ హీరోగా, క్రేజీ యూత్ ఐకాన్‌గా విజయ్ దేవరకొండ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. 'పెళ్లి చుపులు', 'అర్జున్ రెడ్డి' సినిమాలతో రాత్రికి రాత్రి స్టార్‌డమ్ సాధించిన విజయ్, తన రఫ్ అండ్ టఫ్ యాటిట్యూడ్‌తో అభిమానులను ఆకర్షిస్తాడు. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, డైలాగ్ డెలివరీ, ఎమోషనల్ డెప్త్‌తో అందరినీ మెస్మరైజ్ చేస్తాడు. ఈ క్రేజ్‌తోనే విజయ్ దేవరకొండ ఇప్పుడు ఫిల్మ్‌ఫేర్ మ్యాగజైన్ కవర్ స్టార్‌గా వెలుగొందుతున్నాడు.ఈమధ్య కాలంలో వచ్చిన 'లైగర్', 'ఖుషి' సినిమాలు ఆశించిన విజయం సాధించకపోయినప్పటికీ, విజయ్ దేవరకొండ క్రేజ్‌లో ఎలాంటి తగ్గుదల లేదు. అతని సినిమాల కోసం యూత్ ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. స్టైల్, ఎనర్జిటిక్ ప్రెజెన్స్, సిన్సియర్ నటనతో అభిమానులను అలరిస్తాడు. ఈ అద్భుతమైన ఆకర్షణ, అరుదైన స్టైల్ తో విజయ్ దేవరకొండ ఇప్పుడు ఫిల్మ్‌ఫేర్ కవర్ స్టార్‌గా అందరి దృష్టిని ఆకర్షించాడు.మే ఫిల్మ్‌ఫేర్ మ్యాగజైన్ కవర్‌లో విజయ్ దేవరకొండ మాస్ లుక్‌లో కనిపించాడు. బ్లాక్ లెదర్ జాకెట్, రఫ్ హెయిర్‌స్టైల్‌తో ఆయన లుక్ అభిమానులను ఆకట్టుకుంది. విజయ్ ఏ రేంజ్ లో సక్సెస్ అయ్యాడు అనే క్యాప్షన్ తో మాస్ ఎలివేషన్స్ ఇవ్వడం విశేషం. విజయ్ మార్క్ స్టైల్ అరుదైనదని, అతనిలో డెస్టినీ టచ్ ఉందని పేర్కొంది. ఈ కవర్ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.ఇక విజయ్ దేవరకొండ రాబోయే సినిమాల విషయానికి వస్తే 'కింగ్‌డమ్' కూడా భారీ అంచనాలను రేకెత్తిస్తోంది. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో ఓ యోధుడి పాత్రలో కనిపించనున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమా జులై 4న విడుదల కానుంది. సితార ఎంటర్టైన్మెంట్ నిర్మిస్తున్న ఈ చిత్రం విజయ్‌కు మరో హిట్‌ను అందిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.అంతేకాకుండా, విజయ్ దేవరకొండ రాహుల్ సంకృత్యాన్ డైరెక్షన్‌లో ఒక డిఫరెంట్ సినిమాలో కూడా నటిస్తున్నాడు. ఈ సినిమా ఒక వింటేజ్ డ్రామాగా రూపొందుతోంది, ఇందులో విజయ్ ఓ రివొల్యూషనరీ రోల్‌లో కనిపించనున్నాడు. 2026 చివరిలో ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని, 2027లో విడుదల కానుందని టాక్. ఈ రెండు సినిమాలతో విజయ్ మరోసారి బాక్సాఫీస్ షేక్ చేయడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు.




# సెట్ మరీ ఇంత డీటైలింగ్‌గానా కార్తీక్!

అక్కినేని నాగచైతన్య స్పీడు పెంచేశాడు. చందూ మొండేటి తెరకెక్కించిన 'తండేల్' మూవీతో బ్లాక్ బస్టర్‌ని సొంతం చేసుకోవడమే కాకుండా ఈ సినిమాతో వంద కోట్ల క్లబ్‌లో చేరిన చైతూ ఇక వెనుతిరిగి చూసుకోకూడదని, స్పీడు పెంచాలని నిర్ణయాంచుకున్నాడు. ఇందులో బాగంగానే 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో ఓ భారీ యాక్షన్ ట్రెజర్ హంట్ మిస్టిక్ థ్రిల్లర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. చైతూ నటిస్తున్న 24వ ప్రాజెక్ట్ ఇది. 'ఔఅ24' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీని నిర్మిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర, ఉకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లపై బీవీఎస్ ఎన్ ప్రసాద్,సుకుమార్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరబాద్‌లో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్‌లో జరుగుతోంది. ఇందులో నాగచైతన్యకు జోడీగా హర్యానా సోయగం మినాక్షీ చౌదరి నటిస్తోంది. చైతూ ఇందులో ట్రెజర్ హంటర్‌గా సహసోపేతయైన పాత్రలో నటిస్తున్నాడు.! ఈ మూవీ కోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా గుహ సెట్‌ని ఏర్పాటు చేశారు. ప్రొడక్షన్ డిజైనర్ పనాగేంద్ర తుంగల నేతృత్వంలో ఈ సెట్‌ని సర్వాంగ సుందరంగా రూపొందించారు. ఈ గుహ సెట్‌లో గత 18 రోజులుగా షూటింగ్ జరుగతోంది. 'విరూపాక్ష'లోని ప్రతి అంశాన్ని చాలా డీటైలింగ్‌గా సిద్ధం చేసి సూపర్ హిట్ కొట్టిన కార్తీక్ దండు తాజా మూవీ కోసం వేసిన గుహ సెట్ విషయంలోనూ ప్రతి చిన్న డీటైలింగ్‌ని కూడా వదలకుండా ఏర్పాటు చేయించినట్టుగా ఇన్ సైడ్ టాక్. ఈ సెట్ కోసం టీమ్ అంతా రెండు నెలలు వర్క్ చేసిందట. సెట్ రియల్‌గా కనిపించాలని ఇందు కోసం ప్రతి చిన్న బిట్‌ని కూడా వదలకుండా చాలా అథెంటిక్‌గా కనిపించేలా జాగ్రత్తలు తీసుకున్నారట. ప్రస్తుతం ఈ సెట్‌లోనే షూటింగ్ జరుగతోంది. ఈ గుహ నేపథ్యంలో వచ్చే 20 నిమిషాల సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని డైరెక్టర్ ధీమాగా చెబుతున్నాడు. నిధి అన్వేషణతో పాటు వర్తమాన అంశాలతో ముడిపడిన కథగా దీన్ని దర్శకుడు కార్తీక్ దండు తెరకెక్కిస్తున్నాడు. చూస్తుంటే ఈ సినిమాతో చైతూ మరో బ్లాక్ బస్టర్‌ని తన ఖాతాలో వేసుకోవడం గ్యారంటీగా కనిపిస్తోందని ఫ్యాన్స్ ఖుషీ చేసుకుంటున్నారు.






# చార్మీ.. చాలా రోజుల తరువాత ఇలా..

టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కనిపించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభిమానుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అనుకోకుండా ఒక రోజు', 'లక్ష్మి' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటున్నారు. చార్మీ చివరిసారిగా 2015లో 'మంత్ర 2' సినిమాతో నటిగా కనిపించింది. ఆ తర్వాత నటనకు పూర్తిగా దూరమై, నిర్మాణంపై దృష్టి సారించింది. అయితే, ఆమెకు ఇప్పటికీ నటనకు సంబంధించిన అవకాశాలు వస్తున్నాయని, కానీ ఆమె వాటిని సున్నితంగా తిరస్కరిస్తోందని సమాచారం. నిర్మాతగా ఆమె బిజీ షెడ్యూల్, కొత్త కథలపై ఫోకస్ ఆమెను నటనకు దూరంగా ఉంచుతున్నాయని టాక్. ఈ సందర్భంగా చార్మీ పుట్టినరోజు ఫోటో అభిమానులకు సర్‌ప్రైజ్‌గా నిలిచింది. ఆమె ఈ ఫోటోలో బ్లాక్ అండ్ వైట్ డ్రెస్‌లో అద్భుతంగా కనిపించింది, ఆమె అందం, స్టైల్ అందరినీ ఆకట్టుకుంది. "చార్మీ ఎప్పటిలాగే అద్భుతంగా ఉంది, మళ్లీ నటించాలని కోరుకుంటున్నాం" అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటో ఆమె పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు ఓ చిన్న ట్రీట్‌గా నిలిచింది.చార్మీ నిర్మాతగా తన దృష్టిని కొనసాగిస్తున్నప్పటికీ, ఆమె నటనకు తిరిగి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆమె ఎనర్జిటిక్ పర్ఫామెన్స్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ ఇప్పటికీ అభిమానుల మదిలో నిలిచి ఉన్నాయి. ఆమె త్వరలో నటనలోకి రీఎంట్రీ ఇస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక నెక్స్ట్ నిర్మాతగా ఆమె విజయ్ సేతుపతి పూరి కాంబినేషన్ కోసం సిద్ధం అవుతున్నారు.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**